నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | అక్టోబర్ 22. 2024 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ మహబూబ్‌నగర్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 80 దరఖాస్తు వచ్చామని తెలిపారు. అట్టి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిఎం.ప్రజావాణి నుంచి వచ్చిన దరఖాస్తులు, మంత్రులు, ఎం.ఎంపీలు,శాసన మండలి సభ్యులు,ఎమ్మెల్యే నుండి వచ్చిన లేఖలకు వెంటనే రిప్లై ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి అనంతరం నిర్వహించే జిల్లా అధికారుల సమన్వయ సమా వేశం లో ఆయా శాఖలు ఇతర శాఖల నుంచి సమన్వయాలు సంబంధించిన సమస్యలు సమావేశానికి ముందే ఎజెండా నోట్స్ సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారుకోయిల్ కొండ మండల ప్రజా వాణి లో పాల్గొన్న కలెక్టరతొలుత కోయిల్ కొండ మండలం లో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల ప్రజా వాణి కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన అధికారులు అందరు హాజరు కావాలన్నారు. ,మండల ప్రజా వాణి లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు పరిశీలించి పరిష్కరించాలన్నారు.

ఇంట్లో ఫ్రిడ్జ్ పేలి ఇల్లు దగ్ధం

- ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.



నవతెలంగాణ- నవాబ్‌పేట

నవాబ్ పేట మండల పరిధిలోని చాకలిపల్లి గ్రామానికి చెంచు చెన్నయ్యకు సంబంధించిన ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్విచ్‌ఆన్ చేసి బయ టకు వెళ్లిన సమయంలో ఫ్రిజ్ పేలి ఇళ్లు దగ్ధం అయిందని చెన్నయ్య తెలిపారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, 25వేల రూపాయలు కాలి పోయాయని తెలిపారు.తమది పేద కుటుంబం అని ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఇంటి ముందు చెన్నయ్య ఆవేదన వ్యక్తంచేశారు. తమను ప్రభుత్వం ఆదు కోవాలని ఆయన కోరారు.

రేవంత్ రెడ్డిది నియంతపాలన

- బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్
- బీసీ జాగృతి సేన నాయకుల సమావేశం



నవతెలంగాణ-జడ్చర్ల

జీవో 29 అమలుతో వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ఉద్యోగ కల్పనలో మరో మారు రేవంత్ రెడ్డి అన్యాయం చేయడమే లక్ష్యంగా నియంతపాలన కొనసాగిస్తున్నారని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆరోపించారు.జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ పాలకులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలించాల్సింది పోయిందన్నారు. జీవో 29ను రద్దుచేసి, గ్రూప్ వన్ మెయిన్స్ రీషెడ్యూలు చేయాలని గ్రూప్ వన్ అభ్యర్థులు శాంతియుతంగా నిరసన చేస్తున్న సందర్భంతోనిరుద్యోగులపై ప్రభుత్వం లాఠీచార్జి చేయించడం విడ్డూరమన్నారు.నిరుద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి,గ్రూప్ వన్ పరీక్ష నిర్వహిస్తున్నారని మండిపడ్డారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో, బీసీ,ఎస్సీ,ఎస్టీ,అభ్యర్థులు మెరిట్ మార్కులు సాధించికూడా టీచర్ ఉద్యోగాలు కోల్పోయారని,జీవో 29 అమలుతో వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ఉద్యోగ కల్పనలో మరో మారు రేవంత్ రెడ్డి అన్యాయం చేయడమే లక్ష్యంగా నియంతపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగులతోకలిసి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ జాగృతిసేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు,లింగం పేట్ శేఖర్,జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్,మహేష్, మల్లె బోయిన్ పల్లి గోపాల్,వెంకటేష్, ధనుష్ పాల్గొన్నారు.

ముడా చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి

- అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 23వ తేదీన జరుగనున్న ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ప్రమాణస్వీకారోత్సవానికి మహబూబ్‌నగర్ జిల్లాలోని యాదవ సోదరులంతా భారీగా తరలిరావాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐతో కాంగ్రెస్ పార్టీలో ప్రయాణం మొదలుపెట్టిన లక్ష్మణ్ యాదవ్ ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా పార్టీని విడలేదన్నారు. ఆయన నిబద్ధతే ముడా చైర్మన్ పదవి రావడానికి ప్రధాన కారణమ న్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మణ్ యాదవ్‌కు ముడా చైర్మన్ పదవిని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. లక్ష్మణ్‌యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవానికి యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షుడు తాటికొండ నరసింహులు యాదవ్, హన్వాడ మండల అధ్యక్షుడు మెండె రాజు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గంగపురి యాదవ్, చెన్నయ్య యాదవ్, రామకృష్ణ యాదవ్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తోపుడు బండ్లను తొలగింపు



నవతెలంగాణ- బాలానగర్

రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా సంత బజారులో ప్రయాణికుల ఇబ్బంది కలిగిస్తున్న తోపుడుబండ్లను సోమవారం తోపుడుబండ్లను, టీకొట్టు బండ్లను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. అనంతరం పంచా యతీ కార్యాలయానికి తరలించారు.చిరు వ్యాపారులు అమ్ముకునే బండ్లు వ్యాపార మూసినా అనంతరం తీసుకు వెళ్లకుండా సంత బజారులోనే పెట్టుకోవడంతో వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా ముందుగా వారికి సమాచారం ఇస్తూ ఇబ్బంది కలిగిస్తున్న బండ్లను తొలగించాలని పంచాయతీకి కార్యదర్శి జగన్ ఆదేశించడంతో తొలగించారు.ప్రస్తుతం ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడటం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి జగన్ తెలిపారు. అదేవిధంగా సంత బజారు నుంచి భారీ వాహనాలను రాకుండా ఉండేందుకు జాతీయ రహదారి బస్టాండ్ కూడాలి వద్ద ప్రమాదక సూచిక బోర్డులను ఎస్సై తిరుపాలజీ ఏర్పాటు చేశారు.

పోలీస్ అమరవీరులకు జోహార్లు

- 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే
- పోలీస్ సంక్షేమ కుటుంబానికి అన్ని విధాల అండ జోగులాంబ జోన్ డీఐజీఎల్.ఎస్.చౌహన్,
- పోలీసు అమరవీరుల దినోత్సవం
- కొవ్వొత్తులతో ర్యాలీ









నవ తెలంగాణ- మహబూబ్ నగర్

31 వరకు పోలీస్ అమర వీరుల స్మరించుకుంటూ పోలీసు ఫ్లాగ్ డే ను నిర్వహించాలని జోగులాంబ జోన్ డిఐజి ఎల్.ఎస్.చౌహన్ తెలిపారు. సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ఫరెడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ విజయెందిర పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ పరెడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి , జిల్లా ఎస్పీ డి.జానకి తో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని,వారి స్ఫూర్తి నిత్యం మనతో ఉంటుందన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా కృషి చేస్తామని డీఐజీ తెలిపారు. 30 సంవత్సరాల కిందట ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా వుండేదని,అప్పటిలో పోలీసులు విధి నిర్వహణలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు అని కొనియాడారు.అనంతరం జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ గత సంవత్సర కాలంలో దేశంలో అమరులైన 214 మంది పోలీసు అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని ఈ పోలీసు అమరవీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం స్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆకాంక్షించారు.తదనంతరం పోలీసు కవాతు మైదానం నుండి పరదేశి నాయుడు చౌక్ (1 టౌన్) వరకు అమరులైన వారి త్యాగాలను సమ్మచుకుంటూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, జైల్ సూపరింటెండెంట్ వెకటేశం, రమణా రెడ్డి, శ్రీనివాసులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలానగర్ : విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ అమరవీరులకు సోమవారం బాలానగర్ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు.ఎస్ఐ తిరుపాల్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుంచి పురవీధుల గుండా మృతి చెందిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ సంఘాలు పాల్గొన్నారు.

నవాబ్ పేట :పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పెద్దలు నాయకులు యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ మాట్లా డుతూ సమాజం కోసం,శాంతి భద్రతల పరిరక్షణ కోసం,అహర్నిశలూ కృషి చేశారన్నారు. పాటుపడి,విధి నిర్వహణలో తమ ప్రాణాలు సైతం కోల్పోయిన పోలీసు అమరవీరుల వెలకట్టలేని త్యాగాలను గుర్తుచేసుకొంటూ జాతీయ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు.

ఆయిల్ పామ్ పంట వైపు రైతులు దృష్టి సారించాలి : కలెక్టర్



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఉద్యానశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అయిల్ పామ్‌పంట సాగు పై సమీక్షించారు.జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం లో 2500 ఎకరాల్లో అయిల్ ఫాం తోటల పెంపకం లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 662 ఎకరాల్లో పరిపాలనా అనుమతులు మంజూరు చేసి 313 ఎకరాల్లో తోటలు నాటారని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ ఫాం కు ప్రోత్సాహం, సబ్సిడీ అంద చేస్తున్నందున లాభదాయక పంట ఆయిల్ ఫాం వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. వంట నూనెలను మలేషియా,ఇండో నేషియా లాంటి దేశాల నుంచి లక్షల కోట్ల రూ.లు వెచ్చించి దిగుమతి చేసుకుం టున్నట్లు తెలిపారు.ఇతర దేశాల నుండి దిగుమతి, పెట్టుబడి తగ్గించాలంటే తగినంత నూనె పంటలు విస్తీర్ణం పెంచి డిమాండ్ మేర ఉత్పత్తి చేసుకొని ప్రజల అవసరాలు తీర్చేందుకు ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి సారించాలని అన్నారు.బహు వార్షిక పంట,ఆయిల్ పామ్‌మొక్కల మధ్య 9 మీ.ల దూరం ఉంటుందన్నారు. కావున అంతర పంటలుగా పత్తి,వేరు శెనగ,కూరగాయలు, పప్పు దినుసులు పంటల సాగులో ఆయిల్ ఫాం అంతర పంటగా వేసుకోవచ్చని తెలిపారు.(పభుత్వం ప్రోత్సాహకంగా మొదటి సంవత్సరం ఎకరాకు 1100 రూ.లు డీడీలుకట్టించుకుని 11 వేల రూ.లు విలువ గల ఎకరాకు 57 మొక్కలు సబ్సిడీ గా అంద చేస్తుందని తెలిపారు.మొదటి 4 సం.లు ఎకరాకు 4200 రూ.ల చొప్పున రాయితీ కూడా అంద చేస్తుందని తెలిపారు.డ్రిప్ పరికరాలు ఎకరాకు 24 వేల రూ.లు ఖర్చు అవుతు ందన్నారు.చిన్న,సన్నకారు బీసీ.రైతులకు 90శాతం సబ్సిడీ,ఎస్సీ.,ఎస్టీ.రైతులకు 100 శాతం సబ్సిడీతో సరఫరా చేస్తుందన్నారు. అయిల్ ఫాం తోటలు నాటిన తర్వాత 4 సం.నుంచి ఆయిల్ ఫాం ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు 4 సంవత్సరం ఎకరాకు 4 టన్నులు ఉత్పత్తి రాగా ఖర్చు లు పోను 39 వేల రూ.లు లాభం వస్తుందని,ఆరవ సంవత్సరం నుండి 30 సంవత్సరం ల వరకు ఎకరాకు ఖర్చు లు పోను ఒక లక్షా 14 వేల రూ. ల లాభం వస్తుందన్నారు. వానాకాలం సీజన్ లో వరి కోతలు సిద్ధంగా ఉన్నందున కోతలు తర్వాత రెండో పంట వరికి పోకుండా 5 ఎకరాల పై బడి ఉన్న రైతులు ఆయిల్ ఫాం తోటలు నాటాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,ప్రీ యునిక్ ఆయిల్ ఫాం కంపెనీ డిప్యూటీ మేనేజర్ మల్లేశ్వర్ రావు లు పాల్గొన్నారు

గుండెపోటుతో ఐద్వా నాయకురాలు పద్మ మృతి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆదివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో సీపీఐ(ఎం) సభ్యురాలు ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు పి పద్మ అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చేందారు. ఆమె మృతికికు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది.ఆమె ఆమెకు కూతురు కుమారుడు ఉన్నారని, భర్త పక్షపాతంతో బాధపడుతున్నారని తెలిపారు.,అంత్యక్రియలు బ్యాటీపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ సమీపంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అంత్యక్రియలో పాల్గొని మాట్లాడుతూ పద్మ 2004 సంవత్సరం నుంచి భూపోరాటాల్లో పాల్గొని ఇళ్ల స్థలాల సాధింపు కోసం అనేక పోరాటా నిర్వహించిందన్నారు, పోలీసు లాఠీలకు భయపడకుండా అనేక ప్రాంతాల్లో సీపీఐ(ఎం) వేయించిన ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని వందలాదిమంది పేదలను సమీకరించి ఇళ్లస్థలాలు డబల్ బెడ్ రూమ్ ల కోసం పోరాడిందన్నారు. ఆమె మృతి పార్టీకి తీవ్రమైన లోటు అన్నారు.అనంతరం సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ పద్మ చిన్న వయసులోనే కులాంతర వివాహం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహిళా సంఘంలో మహిళల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిదంన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బీ.చంద్రకాంత్,జిల్లా కమిటీ సభ్యులు జి.రాజ్‌కుమార్, కడియాల మోహన్,భానుప్రసాద్, వరదగాలన్న కొత్త గొల్ల రామాంజనేయులు, గిరి యాదవ్, సురేందర్ రెడ్డి, వెంకటేష్, యాదయ్య, హనుమంతు, సమంతా, భాగ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

'దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీల్లో సమస్యలు పరిష్కరించండి'

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దివిటీపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో మంచినీటి సమస్య, రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద రోడ్డు మరమ్మత్తు, కొత్తగా వేసిన బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి పైప్లైన్ ద్వారా నీటిని ప్రజలకు అందించాలని డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాటకం ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్,సలహాదారులు నల్లవెల్లి కురుమూర్తి ఉపాధ్యక్షులు వర్ద గలన్న, ప్రచార కార్యదర్శి కొత్తగోళ్ల రామాంజనేయులు అన్నారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివిటీపల్లి డబల్ బెడ్రూంలో 1024 ఇండ్లు ఉన్న సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. మిషన్ భగీరథ ట్యాంకు మంచినీళ్లు పూర్తిగా నింపకుండా అరకొర నింపుతూ ప్రజలకు నీళ్లు ఇవ్వడంలో తీవ్ర వివక్షత చూపుతున్నారని మండిపడ్డారు. కొత్తగా బోరు వేసి 8 నెలలు గడుస్తున్నా ప్రజలకు నీళ్లు అందివ్వడం లేదన్నారు. మిషన్ భగీరథ అధికారులు తక్షణమే పైపులైన్ పూర్తిచేసి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కనెక్షన్ ఇప్పించి మోటర్ నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు రావడానికి పోవడానికి ఇబ్బందిగా ఉన్నటువంటి రైల్వే బ్రిడ్జి కింద ఉన్న అండర్ గ్రౌండ్ రోడ్డు మరమ్మతు చేయాలని కోరారు తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించకుంటే డబల్ బెడ్ రూమ్ ఖాళీ నువ్వు అసలు అందరూ కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో హన్మంతు, చెంద్ర శేఖర్, ప్రకాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే ఫిల్టర్ ఇసుక దందా ..?



నవాబ్‌పేట : పట్టపగలే ఫిల్టర్ ఇసుక దందా మండల పరిధిలోని కారూర్ వాగులో కొనసాగుతోంది. కారూర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వాగు సమీపంలో ఉన్న రైతులతో ఇసుక మట్టిని డబ్బులతో కొనుగోలు చేసి డంప్ చేసి రోజు సమయం చూసుకొని ట్రాక్టర్ లు,జేసీబీ సహాయంతో డంప్ చేసిన ఇసుక మట్టిని వాగులో ఉన్న నీటితో సేకరించిన మట్టిని ఇసుకగా మార్చి ఒక దగ్గర డంప్ చేస్తూ రాత్రి సమయంలో టిప్పర్ లో లోడు చేసి డబ్బులకు అమ్ముకుం టున్నారు.భారీగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఈ వ్యవహారం అంతా నడుస్తుంది. కొందరు బడా నాయకుల అండదండలతోఈ తతంగమంతా జరుగుతున్నట్టు తెలుస్తోంది. సంబందించిన అధికారుల కళ్ళు కప్పినట్టు దొరక్కుండా ఈ వ్యవహారం అంతా సజావుగా జరిగేలా పలు జాగ్రత్తలు తీసుకుంటూ వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసా గిస్తున్నారు.

చేపపిల్లల సంఖ్య సగానికి తగ్గిస్తే ఎలా ?

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి
- ఈ ఏడాది చేప పిల్లలను సరఫరా చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డికి ఒక లేఖ



నవతెలంగాణ- జడ్చర్ల

ఈ ఏడాది చెరువులు, కుంటల్లో వేయడానికి గత ఏడాది ఇచ్చిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఇస్తామని ప్రభుత్వం నిబంధన విధించి, ఆ ప్రకారంగానే చేప పిల్లలను సరఫరా చేయడం సమంజసం కాదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విధంగా చేయడం వల్ల చేపల ద్వారా ఉపాధి పొందే ముదిరాజ్ సామాజిక వర్గానికి నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఒక లేఖను రాశారు.ఈ విషయంగా సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాది చెరువులకు సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఈ ఏడాది సరఫరా చేస్తున్నారనే విషయం తన దృష్టికి రావడంతో ఈ విషయంగా అధికారులను ప్రశ్నించానని చెప్పారు. ఈ ఏడాది చెరువులు, కుంటల్లో చేప పిల్లలను విడుదల చేసే విషయంగా రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్ Memo No.CF-C/2/1/2024 DDIND, తేదీ 15.08.2024 జారీ చేశారని తెలిపారు. ఈ మెమో ప్రకారంగా రాష్ట్రంలో గత ఏడాది సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యలో ఈ ఏడాది 50 శాతం మాత్రమే సరఫరా చేయాలని ఆంక్షలు విధించారని చెప్పారు. దీని వల్ల గత ఏడాది లక్ష చేప పిల్లలు సరఫరా చేసిన చెరువులకు ఈ ఏడాది 50 వేల చేప పిల్లలను మాత్రమే మత్స్యశాఖ అధికారులు సరఫరా చేస్తున్నారని అనిరుధ్ రెడ్డి వివరించారు. తన నియోజకవర్గంలో పెద్దవైన నస్రుల్లాబాద్ చెరువుకు గతేడాది 1.20 లక్షల చేప పిల్లలను ఇస్తే ఈ ఏడాది 60 వేల చేప పిల్లలు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే మిడ్జిల్ చెరువుకు గతేడాది 60 వేల చేప పిల్లలను ఇచ్చారన్నారు. ఈ ఏడాది దాన్ని 30 వేలకు తగ్గించేశారని ఉదహరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షాలు బాగా కురు స్తున్న ఈ ఏడాది వర్షాలు సరిగా కురవలేదంటూ ఫిషరీస్ డైరెక్టర్ తన మెమోలో సాకుగా చూపించి చేప పిల్లల సంఖ్యను సగానికి తగ్గించేయడం సమంజసం కాదని విమర్శించారు. దీని వల్ల ఈ ఏడాది చెరువుల్లో చేపల సంఖ్య సగానికి తగ్గి పోతుందన్నారు. ఈ చేపల వేటపై ఆధారపడి జీవించే ముదిరాజ్ కుటుంబాల ఆదాయం కూడా సగానికి తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు.ఈ విధంగా చేప పిల్లల సంఖ్యను సగానికి తగ్గించేసి, ముదిరాజ్ కుటుంబాల ఆదాయాన్ని తగ్గించడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట కూడా దెబ్బ తింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈ విషయంగా ముఖ్యమంత్రి కల్పించుకొని చెరువులు, కుంటలకు గత ఏడాది ఏ స్థాయిలో చేప పిల్లలను ఇచ్చారో, అదే స్థాయిలో ఈ ఏడాది కూడా చేప పిల్లలను సరఫరా చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ఒక లేఖను రాశారు.

ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్

ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు సెక్యూరిటీ గార్డులుగా ప్రైవేటు హాస్పిటల్స్ విద్యా వైద్య సంస్థల్లో పరిశ్రమల్లో మాల్స్ అన్ని రకాల వాణిజ్య ప్రైవేటు హెూటల్స్ రకరకాల వాటిలో సెక్యూరిటీ గార్డులుగా నిరుద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. 14 నుంచి 18 గంటలు పని చేయించుకుంటూ 5000 రు !!నుండి 6000 వరకు వేతనాలు ఇస్తున్నారన్నారు. నెలలో 30 రోజులు పని చేస్తేనే మొత్తం జీతం ఇస్తారని, వారాంతపు సెలవులు, పీఎఫ్ ఈఎస్ఐ ఎలాంటి సౌకర్యాలు ఇవ్వకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. అత్యవసర సెలవులు కూడా ఇవ్వడం లేదని, సెలవు తీసుకున్న జీతాలు కట్ చేస్తారని తెలిపారు. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయించాలని, సెక్యూరిటీ గార్డులుగా వెట్టిచాకిరి చేయిస్తున్న ఏజెన్సీల రిజిస్ట్రేషన్స్ రద్దు చేయాలని వారు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు కూడా మూడు నుంచి ఐదు లక్షల వరకు నిరుద్యోగులతో వసూలు చేసుకుని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఏజెన్సీలలో నియమిస్తున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీలపై కూడా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ



మహమ్మదాబాద్ :మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ డి జానకి సోమ వారం తస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లొ పలు రికార్డులు పరిశీలి ంచారు. స్టేషన్‌లొ కేసులు వివ రాలు, పెండింగ్ కేసుల వివ రాలను ఆరా తీశారు.స్టేషన్ వచ్చే ఫిర్యాదులను ఎలా రిసీవ్ చేసు కుంటున్నారని అడిగి తెలుసు కున్నారు. శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతొ ఓపికతో మాట్లాడి వారి సమ స్యలు తెలుసుకుని న్యాయం జరిగేలా చూడా లన్నారు. స్టేషన్ ను పరి సరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

బాలల హక్కులను పరిరక్షించాలని ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీఓ కాలేశ్వరమ్మ అన్నారు. మండల పరిధిలోని పులిగోరుచర్ల గ్రామంలో మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలల పరిరక్షణ కమిటీ సమాశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు చేస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలలను పనిలో పెట్టుకోకూడదని, బాల కార్మికులను బడిలో చేర్పించాలన్నారు. అనంతరం బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నారాయణమ్మ, బాలకార్మికుల స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ గణేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, హెచ్‌ఎం లోకయ్య, ఏఎన్‌ఎం సునంద, అంగన్‌వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, సుగుణ, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీఎంబీ జన ఔషధ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి భారతీయ (పీఎంబీ) జన ఔషధ కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఫార్మసిస్ట్ మైన మాట్లాడుతూ ఇక్కడ అన్నిరకాల మందులు అతి తక్కువ ధరలకే లభిస్తాయన్నారు. ఎవరికైనా అవసరమైన మందులు ఆర్డర్‌పై తెప్పిస్తామని తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రంగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, నాయకులు సమద్, జాన్, రాగి వేణు, డి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధనవంతులకు అనుకూలంగా ప్రభుత్వ తీరు

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-వనపర్తి

ధనవంతులకు అనుకూలంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను రూపొందించడం, అమలు చేయడం జరుగుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అన్నారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పరమేశ్వరచారి అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ సమా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధనవంతులకు అనుకూలంగా, సంపన్నులకే సంపద పెరిగే విధానాలు అనుసరిస్తోందన్నారు. పేదలు మరింత పేదరికంలో మగ్గేలా తన విధానాలు ఉన్నాయన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. సరళీకరణ విధానాల పేరుతో కార్పొరేట్ కంపెనీ యజమాన్యాలకు లాభాలు చేకూర్చే విధానాలు అనుసరిస్తున్నదని, ఈ పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ ట్యాక్స్ రూ.16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిందని, కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని ఎగ్గొట్టారన్నారు. వారికి రూ.15 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు మాఫీ చేశారని, బీజేపీ పార్లమెంట్ సభ్యుడు విజయమాల్యా రూ.9500 కోట్లు, నీరవ్‌మోడీ రూ.12 వేల కోట్లు, లలిత్ మోడీ రూ.25 వేల కోట్లు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని ఎగ్గొట్టిన వారికి మాఫీ చేశారని, కానీ పేదలు, రైతులు కూలీలు, కార్మికులు అప్పులు తీసుకొని కట్టలేకపోతే జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్నదని ఈ దేశంలో హిందూ మతతత్వాన్ని పెంచి పోషిస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నదని దీన్ని ప్రజలు గమనించాలని అప్రమత్తంగా ఉండాలని వాటిని తిప్పి కొట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం ఇవ్వడం జరిగిందని, కానీ బస్సుల సంఖ్య పెంచక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా వెంటనే చెల్లించాలని, రైతు భరోసా అమలు చేయాలని, మహిళలకు రూ.2500 హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, వేతనాల కోసం అడిగే హక్కు లేకుండా ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఎనిమిది గంటల పనిదినాన్ని14 గంటలు చేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక వర్గ పార్టీ సీపీఎం బలోపేతానికి పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ కార్యదర్శి డి.కురుమయ్య, పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, ఏ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించండి

• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవ

నవతెలంగాణ- ఆత్మకూరు

డిగ్రీ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే.రా ఘవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. సోమవారం ఆత్మకూరు పట్ట ణంలో నిర్వహించిన ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు సరిపడ గదులు, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అదేవిధంగా కాపౌండ్‌వాల్ లేకపోవడంతో కాలేజీ ఆవరణలోకి పాములు వస్తున్నాయని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారన్నారు. అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను వెంటనే పూర్తి చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మం డల నాయకులు భాను, అరవింద్, వెంకట్, వెంకటేష్ విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పెండింగ్ వేతనాల కోసం నిరవధిక దీక్ష చేస్తున్న శానిటేషన్ కార్మికులకు సోమవారం బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, పార్టీ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచరవి మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం శానిటేషన్ విభాగంలోకి విడుతలవారీగా 23 మందిని తీసుకున్నారని దాంట్లో ఆరుగురు వాటర్ సెక్షన్‌లో ఒకరిని జెసిబి డ్రైవర్‌గా మరో ఇద్దరిని శానిటేషన్ విభాగంలో అసి స్టెంట్లుగా నియమించారన్నారు. మిగతా 17 మందిని చెత్త సేకరణకు వినియోగించుకుంటున్నారన్నారు. వారు చేసిన పనికి వేతనాలు అడిగితే వారిలో చీలికలు తెచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దీక్ష చేస్తున్న కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం, సూర్యవంశం గిరి, యుగేందర్ రెడ్డి, వజ్రాల రమేష్ పాల్గొన్నారు.

రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్

నవ తెలంగాణ-పెబ్బేర్

తాము అధికారంలో ఉన్న 10 సంవత్సరాల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా చేయలేని బీఆర్ఎస్ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్టంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా తరుగు పేరుతో కిలోల చొప్పున కటింగ్ చేసి రైతులను నిండా ముంచింది బీఆర్ఎస్ నాయకులు కాదా అని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలలో శ్రీ రంగాపూర్ మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టి ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు అధికారంలోకి వచ్చిన పది నెలల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, వంట గ్యాస్ 500 రూపాయలకు ఇచ్చి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చిన కాంగ్రెస్ విమర్శించే నైతిక హక్కులేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని శ్రీరంగాపూర్ మండలంలో ధర్నా చేయడం విడ్డురంగా ఉందన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన చీర్ల భరత్ (20) జనగామ జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. హైదరాబాద్‌లో ప్లంబింగ్ పని చేసుకుంటున్న భరత్ స్నేహితుడితో కలిసి దేవరుప్పుల వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గొల్లపల్లి సమీపంలో వాహనం ఢీకొట్టడంతో గాయాలపాలైన భరత్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఒక్కగా నొక్క కుమారుడు మృతి చెందటంతో మృతుడి తల్లిదండ్రులతో పాటు తోటి స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఘనంగా పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం

• అమరుల స్తూపం వద్ద నివాళులర్పించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిదర్ , పోలీసు సిబ్బంది





వనపర్తి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ, పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ రావులగిరిధర్ హాజరై అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతి స్థాపన కోసం అసంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయ మన్నారు. వారి స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. 1959 అక్టోబర్ 21న సీఆర్‌పీఎఫ్ ఎస్సై కరణ్ సింగ్ నాయకత్వంలో భారత జవాన్లు ఈశాన్య లడ్డాక్‌లో విధులు నిర్వహిస్తుండగా చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో పదిమంది జవాన్లు వీర మరణం పొందారని వీరి త్యాగాలును గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్‌డే నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ నెల31 వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణలో పోలీసుల సేవలు, ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ మనం సమాజంలో శాంతియుతంగా, ప్రశాంతంగా జీవిస్తున్నామంటే దానికి కారకులు బార్డర్లో విధులు నిర్వహిస్తున్న సైనికులు, 24 గంటలు పనిచేస్తున్న పోలీసులే కారణమన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటేనే మారుమూల గ్రామాల్లో కూడా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం విధుల నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, ఏఆర్ ఏఎస్పీ వీరారెడ్డి, డీఎస్పి వెంకటేశ్వర రావు, డీసీఆర్బీ డీఎస్పీ, సీఐలు నాగభూషణ్‌రావు, రాంబాబు, శివ కుమార్, ఆర్ఎస్సైలు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్సైలు



ఆత్మకురులో నివాళులర్పిస్తున్న పోలీసు సిబ్బంది, విద్యార్థులు

ఆత్మకూరులో..

ఆత్మకూర్: ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించి పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ వరకు పోలీసు అమరులను స్మరిస్తూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఏఎస్సై బీచుపల్లి,హెడ్ కానిస్టేబుల్ బాలేశ్వర్ రెడ్డి, గుప్తా, మునేశ్వర్‌రెడ్డి, వెంకటన్న గౌడ్, పోలీస్ కానిస్టే బు ళ్ల రాజేందర్, యుగేందర్, క్రాంతి, సురేందర్, రాములు, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది అమరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ భద్రత కోసం ప్రాణాలను లెక్క చేయకుండా పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తారన్నారు. పోలీసులు వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి శాంతి భద్రతలను కాపాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పని చేసారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో నివాళులర్పిస్తున్న పోలీసు సిబ్బంది

ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేష్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్‌లో ఉన్న అర్జీలను వారంలో పరిష్కరించాలని అన్ని శాఖ ల అధికారులను ఆదేశించారు. తాసీల్దార్ స్థా యిలో ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్ బాల్యవివాహాలను అరికటేందుకు జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో రూ పొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమతిలేని నిర్మాణాలను ఆపాలి

వనపర్తి రూరల్ : మున్సిపల్ పర్మిషన్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లేకుండా తన ప్లాట్‌లో చేపట్టిన ఇంటి నిర్మాణాన్ని ఆపాలంటూ పట్టణానికి చెందిన గంధం పరంజ్యోతి ప్రజావాణి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కి వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో సర్వే నెంబరు 518 ,519 ,520 లోని ప్లాట్ నెంబర్ 22లో గల తన ఇళ్లు శిథిలావస్థకు చేరడంతో కూల్చి వేశానన్నారు. పక్కప్లాటుకు చెందిన ఐజక్ ప్రేమ్ తన ప్లాట్ ఇంటి నిర్మాణం చేపట్టాడన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అధికారులు విచారణ చేపట్టి తనకు నాకు న్యాయం చేయాలని కోరారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సురభి

బాల్యవివాహాలతో లక్ష్యాలకు అమ్మాయిలు దూరం

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి

బాల్య వివాహాల కారణంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించడంలో ఆటంకం ఏర్పడుతుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సులో వివాహం చేసుకోవడం కారణంగా శరీరక వృద్ధి కోల్పోతారని, ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కావున బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అమ్మాయిలు సైతం బాల్య వివాహాలను వ్యతిరేకించాలని, అమ్మాయికి 18 ఏండ్లు నిండకుండా వివాహం చేసుకోవాలని ఇంట్లో ఒత్తిడి తెస్తే 1098 హెల్ప్ లైన్‌కు కాల్ చేయాలన్నారు. అక్టోబర్ చివరి వారం చైల్డ్ మ్యారేజ్ ప్రెవేన్షన్ వీక్‌గా పరిగనించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, డీసీపీఓ రాంబాబు, సంక్షేమ శాఖ సిబ్బంది భాస్కర్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

కుల గణనను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-వనపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన కుల గణన కార్యక్రమాన్ని తెలుగు ముదిరాజ్ కులస్తులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజు సూచించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ అధికారులు ఇంటింటా వివరాల సేకరణ సమ యంలో తెలుగు ముదిరాజ్ కులస్తులు తమ ప్రధాన వృత్తి చేపల వేటగా నమోదు చేసుకోవాలన్నారు. దీంతో ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నవారి సంఖ్య ప్రభుత్వ దృష్టికి చేరుతుందన్నారు. ఈ విషయాన్ని గ్రామస్థాయిలో మత్స్యకార కుటుంబాలకు చేరే విధంగా విద్యావంతులు, ఉద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువత అన్ని ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1975 వెనుకబడిన తరగతులు ఏ,బి,సి,డి వర్గీకరణ జరిగిన నాటి నుంచి నేటి వరకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లలో విద్యా, ఉద్యోగ, రాజకీయంగా ఆర్థికంగా ముదిరాజులకు అన్యాయం జరుగుతోందన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జీవో నెంబర్ 15 /2009 ప్రకారం ముదిరాజ్ తెలుగు కుల స్తులను బీసీడీ నుండి బీసీ ఏలోకి మార్చినా హైకోర్టు స్టేతో ఆ జీవో అమలుకు నోచుకోలేక పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీ మేరకు బిసి-డీ నుండి బీసీ ఏలోకి మార్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు త్వరగా నిర్వ హించి మత్స్యకారుల అభివృద్ధికి తోడుపడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రమోటర్స్ రంగస్వామి, నాగేంద్రం, కృష్ణయ్య, బీచుపల్లి, మనోహర్, సురేందర్ బాబు, కాశన్న, బాలరాజు, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రేపు ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ- వనపర్తి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తేజ కన్వెన్షన్ హాల్‌లో స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్త, ఎంఎస్ఎం నిర్వహించనున్న ఈ అవగాహనా సదస్సును నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం

నవతెలంగాణ -పెబ్బేరు

మండలంలోని యాపర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి రత్నకుమార్‌గౌడ్ సోమవారం అల్పాహారం అందించారని ప్రధానోపాధ్యాయుడు శంకర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులతో పాటు గ్రామస్తులు సహాయ సహకారాలు అందించడం శుభపరిణా మమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రత్న కుమార్ గౌడ్, వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడాలంటూ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కార్యాలయ అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సర్వే నంబర్ 119/2 లోని ప్రభుత్వ భూములు అక్రమానికి గురైనట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయంపై మున్సిపాలిటీ అధికారులు విచారణ చేపట్టి భూ మిని స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎం.డి. రఫీక్, మండల నాయకులు గంగాధర్, నిరంజన్ ,రాజు రెడ్డి, మనీ వర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ ,అజరుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు సంత విషయంలో ఎమ్మెల్యే మెఘా రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు అన్నారు. సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ సంత జరిగే స్థలం వేణుగోపాలస్వామి ఆలయ పూజారుల పేరుపై ఉందని గత 2003 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే స్పష్టమైందని గుర్తు చేశారు. ప్రస్తుతం హైకోర్టు స్థలం పూజారులకే చెందుతుంది అని తీర్పు ఇచ్చిన సందర్భంగా తాము సోషల్ మీడియాలో పెట్టడం జరిగిందన్నారు. దానిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాట్లాడటం సరైనది కాదన్నారు. సంత వల్ల వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి కావున స్థలం గురించి రాజకీయాలకతీతంగా పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికైనా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చేత స్థలం కేటాయించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో పెద్దింటి వెంకటేష్, మేకల ఎల్లయ్య, విశ్వరూపం, రాజశేఖర్, వడ్డే రమేష్, మధు, వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొన్నూర్‌వాసికి డాక్టరేట్

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలం కొన్నూర్ గ్రామానికి చెందిన ఎర్రమల్ల మొగిలన్న డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్‌లో చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నట్లు గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారుమొగిలన్నకు అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | అక్టోబర్ 22, 2024 | www.navatelangana.com

మాతా శిశు ఆరోగ్య సంరక్షణ రికార్డుల పరిశీలన

నవతెలంగాణ- వంగూరు

వంగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా మాతాశిశు ఆరోగ్య సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్ కల్వకుర్తి డిప్యూటీ డి ఎం హెచ్ ఒ డాక్టర్ భీమా నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంగూర్ సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రుతి కల్వకుర్తి సి హెచ్ ఒ శ్రీనివాస్, హెచ్ ఇ ఒ నిరంజన్, నర్సింగ్ ఆఫీసర్ శైలజ, హెల్త్ సూపర్ వైజర్లు పద్మ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు :ఎస్సై

నవతెలంగాణ- తెలకపల్లి

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలోని దుందుభి వాగు నుండి తెలకపల్లి మండలం కేంద్రం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కమ్మ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ను మండల కేంద్రంలోని గురుకుల బాలికల(బ్రిడ్జి) పాఠశాల దగ్గర అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ తప్పెట రోహిత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు

కోళ్లఫారం నిర్మాణం ఆపాలని వినతి..

ఊరుకొండ : ఊరుకొండ మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 51,53,54 లో గల భూమిలో కోళ్లఫారం వేయాలని గత 15 సంవత్సరాల క్రితం నిర్మాణ పనులు చేపట్టగా.. అట్టి నిర్మాణ పనులను అప్పట్లోనే గ్రామ ప్రజలు, పరిసర వ్యవసాయ పొలాల రైతులు నిలిపివేయడం జరిగిందని.. అయితే ఇప్పుడు మళ్ళీ పున నిర్మాణం ఎలాంటి పర్మిషన్, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా పనులు ప్రారంభించడం సరికాదని గ్రామ ప్రజలు వినతిలో పేర్కొన్నారు. గుడగానిపల్లి గ్రామం నుండి కిలోమీటర్ దూరం లేదని దీంతో ఈగలు, దోమలు, విషపురిత పురుగులు, పాముల వల్ల చాలా గ్రామస్తులకు ప్రమాదం పొంచి ఉందని వినతిలో పేర్కొన్నారు. అంతే కాకుండా చుట్టుపక్కల రైతుల పొలాలు పంట పండకపోవడమే కాకుండా దురువాసనతో గ్రామప్రజలము చాలా ఇబ్బంది పడుతామని ఇట్టి కోళ్ల ఫారం నిర్మాణం తక్షణమే ఆపాలని ఊరుకొండ తహసిల్దార్ రామకోటికి , ఎంపీడీవో కృష్ణయ్యకు, విద్యుత్ ఏఈ కి సోమవారం వినతి పత్రాలు సమర్పించినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో గుడిగానిపల్లి రాజు మాదిగ, ప్రదీప్ గౌడ్, కృష్ణ కుమార్, వెంకటేష్, ఎర్రోళ్ల జంగయ్య, పిల్లెల్ల శేఖర్,కృష్ణ, శివ, సురేష్, రాములు, ఆంజనేయులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురదచల్లే పనులు మానుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదచల్లే పనులు మానుకోవలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన పది నెలలలోపే ఆరు గ్యారంటీలో ఇప్పటికే 5 అమలు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరమైనా విమర్శలు మానుకోవాలని వారు హితవు పలికారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను పది సంవత్సరాలలో ఒకటి కూడా అమలు చేయలేదని మీకు మా ప్రభుత్వాన్ని మా నాయకులని విమర్శించే నైతిక హర్హత ఒక్క శాతం కూడా లేదని బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో తోచక ప్రజల కోసం పని చేసే ప్రభుత్వంపై బురద చాల్లే కార్యక్రమాలు పనిగా పెట్టుకున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, దానం బాలరాజ్, మాధవులు, దామోదర్ రెడ్డి, రావుఫ్, వెంకటయ్య, లక్ష్మయ్య సహదేవ్ వున్నారు.

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు..

నవ తెలంగాణ వెల్దండ

వరి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని , రైతులు వడ్లను సింగిల్ విండో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి రూ. 500 బోనస్ సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ ఉడుతల భాస్కర్ రావు అన్నారు. సోమవారం వెల్దండ సింగిల్ విండో కార్యాలయంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సన్నవడ్లకు రూ. 500 బోనస్ అందించేందుకు ప్రణాళిక రూపొందించిందని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్య విక్రయించి లాభపడాలని సూచించారు. ఎ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 ధర బీ గ్రేడ్ వరి ధాన్యానికి 2300 ధర చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.వెల్దండ మండల కేంద్రంలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించమని త్వరలో కొత్త చెదురుపల్లి , బొల్లంపల్లి , రాచూర్, చెరుకూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు వివరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే రూ. 2225 మద్దతు ధర చెల్లించి మొక్కజొన్నలు సైతం కొనుగోలు చేస్తామన్నారు. సొసైటీ ద్వారా ఎల్టీ లోన్స్ అందిస్తున్నామన్నారు. క్రాప్ లోన్స్ రెన్యువల్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శోభ రాణి , వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి , డైరెక్టర్లు మట్ట వెంకటయ్య గౌడ్ , నాగులు నాయక్, జంగయ్య యాదవ్, శేఖర్ ముదిరాజ్, నిరంజన్, గండయ్య , మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ గౌడ్ , ఎర్ర శీను, మాజీ సర్పంచ్ సాయి, తిరుపతి రెడ్డి, సిఇఓ శ్రీనివాస్ , సిబ్బంది వెంకట్ రెడ్డి , ఎ ఏ ఒ లు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి వ్యాధి నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ- అచ్చంపేట

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని లింగాల చౌరస్తా లో హెచ్ఐవి వ్యాధి నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించారు. డి ఎం డి సాయికుమార్, డాక్టర్ మహేష్ మాట్లాడారు.అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోం - ఇది హెచ్ఐవీ ఇంఫెక్షన్ చివరి దశ. ఈ దశలో రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణిస్తుంది. శరీరానికి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే సామర్థ్యం ఉండదు.హెచ్ఐవీ సోకిన దగ్గర నుంచి ఎయిడ్స్ వ్యాధిగా మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చుని డబ్ల్యూ హెచ్ఓ చెబుతోంన్నారు.కాదు. హెచ్ఐవీ సోకితే, అది ఎయిడ్స్‌కు దారి తీస్తుందని చెప్పలేం. హెచ్ఐవీ ఉన్నవారికి తరచూ అంటువ్యాధులు, తీవ్ర స్థాయిలో ఇంఫెక్షన్లు సోకడం, లేక రక్తంలో తెల్ల రక్తకణాలు నిర్దిష్టమైన స్థాయికి మించి పడిపోతే ఎయిడ్స్ సోకినట్టు వైద్యులు నిర్ధరిస్తారు. కార్యక్రమంలో పద్మ అనురాధ, అంబిక, ఆశ వర్కర్లు, ఉన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ - తెలకపల్లి

నేటి జాబ్ మేళాను ఉపయోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ డి ఆర్ డి ఓ ఆదేశాల మేరకు తేది 22-10 - 2024 మంగళవారం రోజు ఉదయం 9 గంటకు" తేజ కాన్వెంక్షన్ హాల్ మంతటి గడ్డ దగ్గర ఉపాధి కల్పన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యే హాజరవుతారని తెలిపారు.

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

నవతెలంగాణ - ఊరుకొండ

విద్యార్థులు చదువుతోపాటు ఆత్మ రక్షణకు దోహదపడే కరాటే కూడా ఎంతో అవసరమని శ్రీ వేంకట బాల్ రామయ్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 14 మరియు అండర్ 17బాలుర ఫైట్ విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్, కరాటే మాస్టర్ వినోద్, పిఈటి భీమ్ మరియు ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ ,పలకలు, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రీజియన్ చైర్మన్ పోలిశెట్టి మల్లేశ్వర్, జోన్ చైర్మన్ పోలిశెట్టి ఉమాదేవి, పెద్దకొత్తపల్లి వాసవి క్లబ్ అధ్యక్షులు పోల చంద్రమౌళి సోమవారం ప్రాథమిక పాఠశాలకు ఒక మైకు సెట్ ను, 32 మంది విద్యార్థిని, విద్యార్థులకు పలకలు, నోట్ బుక్కులను, పెన్సిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పోలిశెట్టి మల్లేశ్వర్. జోన్ చైర్మన్ పోలిశెట్టి ఉమాదేవి. క్లబ్ అధ్యక్షులు పోల చంద్రమౌళి. ప్రధాన కార్యదర్శి గుంత సుధాకర్, కోశాధికారి జనంపల్లి ప్రవీణ్ కుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలు పోల సువర్ణ, ప్రధాన కార్యదర్శి గుంత హైమావతి, కోశాధికారి జనుపల్లి పద్మమ్మ, సభ్యురాలు కంచర్ల స్వాతి, మిగతా సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైలారం గుట్టపై మైనింగ్ తక్షణమే ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి పర్వతాలు
- సీపీఐ(ఎం) ఆరో మండల మహాసభలు

నవతెలంగాణ - బల్మూరు



మండలంలోని మైలారం గుట్ట వద్ద తవ్వుతున్న మైనింగ్ తవ్వకాలను వెంటనే నిలిపి వేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ బల్మూరు,లింగాల ఏరియా ఆరవ మండల మహాసభలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సభలకు నాయకులు లాల్ అహ్మద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ... మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాల వల్ల గ్రామ ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని.. గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా బలవంతంగా మైనింగ్ తవ్వకాలను చేపట్టడం దుర్మార్గమని అన్నారు.ప్రజలు వ్యతిరేక "స్తున్నా బలవంతంగా మైనింగ్ తవ్వకాలను చేపట్టడం చట్ట వ్యతిరేకమని, ఇందుకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తా మని హెచ్చరించారు. మహాసభల సందర్భంగాసీపీఐ(ఎం)



ఆధ్వర్యంలో మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని.. మళ్లీ మూడేళ్లకు జరిగే మహాసభ నాటికి రాజకీయంగా సీపీఐ(ఎం)ని అన్ని గ్రామాల్లో విస్తరింప చేసి ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. మండలంలోని ఉమామహేశ్వర రిజర్వా యర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల విషయంలో ప్రత్యామ్నాయం చర్యలు ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేక ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా అడుగులు వేయటం లేదని ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీని అందరికీ వర్తింపచేయాలని, ఇప్పటికీ 40% రైతులకి రుణమాఫీ చేసి 60శాతం రైతులకు రుణమాఫీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, రైతు భరోసా డబ్బులు రెండుసార్లు చేయాల్సిన డబ్బులు వేయకుండా ఎగనామం పెట్టే చర్యలు చేపట్టడం దుర్మార్గమని అన్నారు. మంత్రులే ఎవరికి తోచిన విధంగా ప్రకటనలో చేస్తే ప్రజలకు ఎట్లా విశ్వాసం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేనెల 24, 25 తేదీలలో జిల్లా మహాసభలు అచ్చంపేట ప్రాంతంలో జరుగుతున్నాయని మహాసభలను కష్టజీవులు, కూలీలు ,కార్మికులు, సీపీఐ(ఎం) శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మహాసభకు కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దేశ్యనాయక్, జిల్లా నాయకులు మల్లేష్, సీపీఐ(ఎం) మండల నాయకులులాల్ అహ్మద్ భాస్కర్, మహేందర్, బాలు నాయక్, బాబర్, ఆంజనేయులు, అరుణ, భారిమం, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా శంకర్ నాయక్



సీపీఐ(ఎం) బల్మూరు మండల కార్యదర్శిగా శంకర్ నాయక్ ఎన్నికయ్యారు. బల్మూరు, లింగాల మండలాల ఏరియా మహాసభలో నూతన కమిటీ ఏడు గురితో ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మూడవత్ శంకర్ నాయక్, మండల కమిటీ సభ్యులుగా లాల్ మహ్మద్, చింత భాస్కర్, బాబర్, బాలు నాయక్, పిట్టల స్వామి, బొట్యా అరుణ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పోలీస్ అమరవీరులకు ఘన నివాళ్లు

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్,, జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్
- ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం



కందనూలులో..



నాగర్‌కర్నూల్ రూరల్‌లో..

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధుల నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థానిక జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ,జిల్లా ఎస్పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ కు పూల మొక్కతో స్వాగతం పలికిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్. అనంతరం పోలీసుల గౌరవ వందనాలు స్వీకరించారు. అమర వీరుల స్మారక స్తూపానికి అంజలి ఘటించారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పోలీసుల ర్యాలీని ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ దేశాన్ని కాపాడే వారు సైనిక జవాన్లు అయితే, అంతర్గత శక్తుల నుండి ప్రజలను కాపాడి, వారి భద్రతకు భరోసా ఇస్తూ, సామాజిక ఆస్తులు రక్షించేది పోలీసులని తెలిపారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణ లో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీ సుల అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు,పోలీసుఉన్నతాధికారులు, పాల్గొన్నారు,

అచ్చంపేట: శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణగా ఉంటూ పోలీసులు అమరులైన సందర్భంగా ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే సోమవారం పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్క రించుకొని పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి యువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు పోలీసులు లయన్స్ క్లబ్ ప్రతినిధులు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు రమేష్ ,ఇందిరా, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ శ్రీనివాసులు, అచ్చంపేట అధ్యక్షులు మోక్తాల వెంకటేష్, కార్యదర్శి పోలా శ్రీనివాస్, కోశాధికారి శివశంకర్, నరేష్ , వాడకట్టు వినోద్, రమేష్ తదితరులు ఉన్నారు.



అచ్చంపేటలో..

నాగర్ కర్నూల్ రూరల్:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 'పోలీస్ సంస్మరణ దినం' సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పోలీస్ అమర వీరులకు ఘన నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ భరత్ తో పాటు జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ సమ్మరీ రివిజన్-2025

- స్వీప్ కార్యాచరణ పటిష్టంగా అమలు
- జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

నవ తెలంగాణ కందనూలు



స్పెషల్ సమ్మరీ రివిజన్, -2025, స్వీప్ కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, స్వీప్ కార్యాచరణ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సీతారామారావు,. మాట్లాడుతూ జిల్లాలో డిఆర్‌డిఏ అధికారిని స్వీప్ నోడల్ అది . కారిగా నియమించామని, జిల్లా వ్యాప్తంగా స్వీప్ ఆక్టివిటీస్ చేపడు తున్నట్లు, జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాలలోని చెంచు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు, ఎస్ఎస్ఎస్ క్యాంపుల ద్వారా ఎన్నికల సంబంధించిన పలు అవగాహన కార్యక్రమాలు చేపడు తున్నట్లు వివరించారు. ఎన్నికల అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ అధికా రులకు ఆదేశాలు జారీ చేస్తున్నా మని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి అదనపు కలెక్టర్ సీతారామారావు వివరించారు.ఈ కార్యక్రమంలో, స్వీప్ నోడల్ అధికారి డి ఆర్ డి ఎ పి డి చిన్న ఓబులేసు, ఆర్డీవోలు మాధవి, సురేష్, జిల్లా ఎన్నికల సూపరిండెంట్ రవికుమార్ డిటి రఘు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సీఐటీయూ



కందనూలు : రవాణా రంగ కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఫ్రీబస్సు వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికు లకు జీవన భృతి చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన రవాణా రంగ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) 106(1) రద్దు చేయాలి ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో, టాటా ఏసీ ,క్యాబ్ డ్రైవర్లకు జీవన భృతి నెలకు 4500/ రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అసంఘ టిత రంగంలో రోడ్డు రవాణా కార్మికులు ఎల్లప్పుడూ ప్రయాణి కులను ,వస్తువులను వివిధ గమ్యస్థానాలకు రవాణా చేయడానికి 24 గంటలు రోడ్లపై ఉంటారు, అనేక ప్రమాదాలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను పాటించడం లేదని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పొదీల రామయ్య బొలెరో ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు విజయ్ రాజు హనుమాన్ ఆటో యూనియన్ అధ్యక్షులు సుధాకర్ వెంకటస్వామి రాజు ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు శ్రీరాములు శ్రీశైలం బాలస్వామి కృష్ణయ్య వెంకటయ్య శ్రీనివాసులు మహేష్ సుభాష్ కృష్ణ పాల్గొన్నారు

అకాల వర్షాలకు వరి పంట నేలమట్టం

కొల్లాపూర్ రూరల్ :తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్ కొల్లాపూర్ మండల కేంద్రంలో ముక్కిడి గుండం, నార్లాపూర్, మొల్ల చింతలపల్లి గ్రామాలల్లో కొల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి చిన్న ఉషన్, ఏఈఓ మోహన్ తో కలిసి సోమవారం రైతుల పొలాలలో పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్ మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరి పంట నేలకొరిగి రైతులకు భారీ ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. ఒక్కొక్క రైతు ఎకరాకు 25 వేల



నుంచి 30 వేల రూపాయలు పంట పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యం వలన ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. రైతులకుప్రభుత్వం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఈక్లానాయక్, కురుమయ్య, శంకరయ్య, పాండు నాయక్, శివ, తూల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ కందనూలు



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి(65) వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ,డిఆర్డిఏ పీడీ చిన్న ఓబులేసు, జడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్ ,సూపర్డెంట్ చంద్రశేఖర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఇసుక సరఫరాపై ఉన్న నిషేధం ఎత్తివేయాలని వినతి

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్



ఇసుక సరఫరా పై ఉన్న నిషేధాన్ని వెంటనే ఎత్తివేసే విధంగా కృషి చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు.దాదాపు నెల 15 రోజుల నుండి ఇసుక రావటం లేదని దీనివల్ల పనులు జరగటం లేదన్నారు. ఈ విషయంపై స్పందించి ఇసుకపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు కార్మిక సంఘం కోశాధికారి యాదయ్య ఉపాధ్యక్షులు దర్శన్ రెడ్డి, మరియు రాజు టీ.ప్రభాకర్ రెడ్డి, శ్రీను , బాలమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కొల్లాపూర్‌రూరల్ :రాష్ట్ర ప్రభు త్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ పట్టణంలో హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ హమాలీలు రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెన్యువల్స్ రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. హమాలీ కార్మికులకు అడ్డాలు గాని, విశ్రాంతి భవనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలలో భాగంగా ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, హమాలి నాయకులు బాలయ్య శ్రీనివాసులు, బురాన్ , కుర్మయ్య,బాలకృష్ణ, వెంకటస్వామి, రాజేష్, చిరంజీవి రవి, పాల్గొన్నారు.

రెగ్యులర్ ప్రిన్సిపల్ ని నియమించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్.

నవ తెలంగాణ- కోడేరు.

రెగ్యులర్ ప్రిన్సిపల్ ని నియమించాలని ఖాళీగా ఉన్న హిస్టరీ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.తారాసింగ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎం.తారాసింగ్ మాట్లాడుతూ, విద్యార్థులకు సరైన వసతులు కల్పించకపోవడంతో అనేక సమస్యలతో ముందుకు సాగుతున్నారన్నారు. ఉన్నతాధికారులు ఎవరు కళాశాల బిల్డింగ్ ని పాటించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఆగిపోయాయి, విద్యార్థులకు ల్యాబ్, లైబ్రరీ,కంప్యూటర్, సంబంధించిన వసతులు లేకపోవడంతో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. అలాగే కళాశాలకు ఎటువంటి నిధులు మంజూరు కాకపోవడంతో రిపేర్ అయిన ఆర్వో ఫిల్టర్ మిషన్ చీకటి గదికే పరిమితమైందన్నారు.అలాగే తరగతి గదిలో రిపేర్ అయిన ఫ్యాన్లు లైట్లు గోడలకే పరిమితమైందన్నారు. అలాగే విద్యార్థులకు డిజిటల్ తరగతులు కొనసాగించేందుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తారాసింగ్, కార్తీక్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలి

ఊరుకొండ : మండలంలోని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. సోమవారం ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాల నర్సరీ పనులను పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ముస్తఫా, టెక్నికల్ అసిస్టెంట్ భారతమ్మ ఫీల్డ్అసిస్టెంట్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు,అంగన్వాడి సిబ్బంది, పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పును వాడండి ఆరోగ్యంగా ఉండండి

నవతెలంగాణ కందనూలు

ప్రపంచ అయోడిన్ లోపల రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి సమతుల ఆహారము అవసరమన్నారు. ముఖ్యంగా అయోడిన్ అనే సూక్ష్మ పోషకం చాలా ముఖ్య మైనదని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణమోహన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వెంకట దాసు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీని వాసులు డాక్టర్ నారాయణస్వామి, ఆర్ శ్రీనివా సులు విజయ కుమార్ మల్లేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు విద్యార్థులు పాల్గొన్నారు

ప్రపంచ అయోడిన్ లోప.. రుగ్మతల నివారణ దినోత్సవం



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకోని ఆర్డీవో కార్యాలయం నుంచి సోమవారం అదనపు కలెక్టర్- గరిమా నరుల, డీఎం హెచ్ ఓ డా. కే. సౌభాగ్య లక్ష్మి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం హెచ్ ఓ డా.కే. సౌభాగ్య లక్ష్మి మాట్లా డుతూ కేవలం అయోడిన్ ఉప్పునే వాడాలని సూచించారు. అయోడైజ్డ్ ఉప్పు వలన కలిగే లాభాలు ఆ మంచి శారీరిక ఆ మానసిక ఆరోగ్యం, సరైన పెరు గుదల, చురుకుతనం, ఉత్సాహం మంచి జ్ఞాపకశక్తి కలిగి ఉండటం, సంగ్రహణ శక్తి పెరగడం, సక్రమంగా గర్భస్థ శిశువు పెరుగుదల ,చదువుల్లో వయస్సు దగ్గ ప్రతిభను చూపడం జరుగుతుందని తెలిపారు. అయోడైజ్డ్ ఉప్పు వాడక పోతే కలిగే నష్టాలు - గర్భస్రావం, మృత శిశువు జననం, గొంతు కాపు (గాయిటర్) అతి తక్కువ బరువుతో పుట్టి శిశువులు, మరగుజ్జు , చెవిటి, మూగ, బుద్ధి బాంద్రత, చదువులలో వయస్సు తగ్గి ప్రతిభ చూపించ లేక పోవటం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంల డా. రాఘ వేందర్ రెడ్డి ప్రాజెక్ట్ ఆఫీసర్, టీ. బిక్షపతి, డీపీఓ, ఎన్ఎమ్ జీ.వసంత ఎన్ సీడీ, కో ఆర్డిన్, డా. బాలాజీ, డా. మల్లికార్జున్. ప్రకాష్, శివకుమార్, విజయ ప్రకాశ్, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిథిల గధులలో విద్యాబోధన వద్దు..

- వెంటనే స్థానిక రైతు వేదికకు మార్చాలని ఆదేశం
- నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదన
- శిక్షణ కలెక్టర్ గరిమా నరుల



నవ తెలంగాణ - క్రిష్ణా

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన పాఠశాల తరగతి గదుల్లో విద్యాబోధన చేయ కూడదని, చదువుతో పాటు పిల్లల భద్ర తకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నారా యణపేట జిల్లా శిక్షణ కలెక్టర్ గరిమా నరులా ఆదేశించారు. సోమవారం కృష్ణ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల తర గతి గదులను ఆమె పరిశీలించారు. ఈ పాఠశాలలో కొన్ని తరగతి గదులు శిథి లావస్థలో ఉన్నట్టు ఆమె గుర్తించారు. వర్షాలకు గోడలు తడిసి పడిపోయే ప్రమా దం ఉందని, ఆ భవనాల్లో తరగతి గదులను నిర్వహిం చకూడదని, విద్యార్థులకు విద్యబోధన ఆటంకం కలగకుండగా వెంటనే స్థానిక రైతు వేదికలోకి మార్చి విద్య బోధన చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనన్ని కూల్చి పునర్నిర్మాణం చేయడానికి అం చనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్టు ఆమె చెప్పారు. మండ లంలోని గురజాల ప్రాథమిక పాఠశాల శిథిలవస్థకు చేరడంతో ఆ పాఠశాలను శిక్షణ కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చును ఏఈ ద్వారా అంచనా వేయించారు.త్వరలోనే ఈ రెండు పాఠశాలలకు నూతన భవనాలను నిర్మించడానికి ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. ఆమె వెంట ఎంపీడీవో జానయ్య, విద్యాశాఖ అధి కారి నిజాముద్దీన్, పీఆర్ ఏఈ మారుతి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ - మక్తల్

రైతుల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి, విఘ్నేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులను ఆగం చేశారని, రైతుల రుణాలు మాఫీ చేస్తామని మోసం చేశారని విమర్శించారు. రెండు లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , మండల అధ్యక్షులు విగ్నేశ్వర రెడ్డి, వై జనార్దన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి ,అర్బత్ మొహమ్మద్ ఖుర్షిద్ సాబ్ ,అన్వర్,మల్లెపల్లి రవీందర్ ఆంజనేయులు ఎడివెల్లి జానీ మియా పాల్గొన్నారు.

జిల్లా ప్రథమ మహాసభలను.. విజయవంతం చేయండి

నవతెలంగాణ - నారాయణపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రథమ మహాసభలు అక్టోబర్ 22న నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో జరగ నున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాశప్ప , జిల్లా ప్రధాన కార్యదర్శి రాధమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగుల హక్కులకై నిరంతరం పోరాడుతున్న ఎన్.పీ.ఆర్.డీ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా వికలాంగులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ పాల్గొంటారని తెలిపారు.

మున్నూరుకాపు సంఘం జిల్లా కన్వీనర్‌గా బండి శివరాంరెడ్డి





నవతెలంగాణ - నారాయణపేట

నారాయణ పేట జిల్లా మున్నూరు కాపు సంఘం కన్వీనర్‌గా బండి శివరాం రెడ్డి, కో కన్వీనర్‌గా సూతారి సత్యరఘుపాల్ రెడ్డిలు నియ మితు లయ్యారు. జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్ లో పట్టణ అధ్యక్షులు శీళ్ళ శ్యాం ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర నాయకులు మున్నూరు జయపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కొండా పురుషోత్తం రెడ్డి లు హాజరయ్యారు. జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ లతో పాటు అడహక్ కమిటీ సభ్యులుగా యాంకి హన్మంతు రెడ్డి, బండి లక్ష్మీకాంత్ రెడ్డి, గట్టు విజయ్ కుమార్, కే.వెంకట్ రెడ్డి, సుతారి రాం రెడ్డి, ఆకుతోట వెంకట్ రెడ్డి, ఆయనగేరి సంతోష్ కుమార్, వారధి నవీన్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ అడహక్ కమిటీ జిల్లాలో పర్యటించి సభ్యత్వ నమోదు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర నాయకులు మున్నూరు జయపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కొండా పురుషోత్తం రెడ్డిలు తెలిపారు. ఆ తర్వాత పూర్తి స్థాయి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

అక్రమ ఇసుక డంప్ సీజ్ ..

నవతెలంగాణ - మాగనూర్

మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో పుండి కూర కుంటి శివప్ప తండ్రి లింగప్ప ఎలాంటి అనుమతి లేకుండా ఇంటి నిర్మాణానికి రెండు ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలించి తన ఇంటి వద్ద డంప్ చేశారు. డంపు చేసిన ఇసుకను చూసి అదే గ్రామానికి చెందిన అమ్మపల్లి శ్రీనివాస్ తహసీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. దీంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు.. ఆర్ఐ శ్రీశైలం అమ్మపల్లి గ్రామానికి చేరుకొని రెండు ట్రిపుల్ ఇసుకను సీజ్ చేశారు.



సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మధు మోహన్ లకు విన్నవిస్తూ సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : కలెక్టర్ , ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల, పోలీస్ అధికారులు, అమర వీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరి రక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చని పోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. అమరులైన పోలీసులకు ప్రత్యేకంగా నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లే కుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రా ణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రో హశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాప లాగా ఉన్న పదిమంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారని, అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీ సులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా ప్రభుత్వం పాట స్తోందని చెప్పారు. అమర వీరులు అయిన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవ త్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రో హక శక్తుల్లో 214 మంది పోలీసులు అమరులయ్యారు. నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారని, వారి కుటుంబ సభ్యులకు పోలీసు అండగా



ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఎస్పీ తెలి పారు. ఈ కార్యక్రమానికి అమరులైన కుటుంబాలకు సంబం ధించిన కుటుంబ సభ్యులు హాజరై నివాళులర్పించారు. కలెక్టర్, ఎస్పీలు త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మా ట్లాడి వారి కుటుంబ పరిస్థితులు , సమ స్యలను అడిగి తెలు సుకుని సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యా లయం నుంచి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుంచి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల, అదనపు ఎస్పీ ఎండీ. రియాజ్, డీఎస్పీ ఎన్ లింగయ్య, పరేడ్ కమాండర్ ఆర్ ఐ నరసింహ, సీఐలు శివశంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, దాత్రు నాయక్, ఆర్డీవో మేఖ గాంధీ, డీ ఎం హెచ్ వో డా. కే. సౌభాగ్య లక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ అమరుడైన రాజారెడ్డి భార్య భాగ్యమ్మ, కొడుకు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, రామ్ లాల్, బాలరాజు, కృష్ణంరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, కుర్మయ్య, మురళి, రమేష్, సునిత, అశోక్ బాబు, ఆర్మడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.







పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికుల ధర్నా

మాగనూర్ : మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ ధర్నా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజ నేయులు పాల్గొని మాట్లాడారు. గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు ,ఏడు నెలలుగా వేతనాలను పెండింగ్లో ఉంచడం దారుణమని విమర్శించారు . కార్మికులు పస్తులతో పని చేయించడం సమంజసం కాదని అన్నారు. పెండింగ్ ఉన్న వేతనంలో వెంటనే ఇవ్వకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు . కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, జీవో నెంబర్ 51 నీ వెంటనే రద్దు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కారోబార్ బిల్ కలెక్టర్ను ప్రత్యేక హోదా కల్పించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓకి అందజేశారు. ఈ



కార్యక్రమంలో సీపీఐఎం మండల సీనియర్ నాయకులు భరత్, సీపీఎం మండల నాయకులు నర్సింహ,తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు వెంకటప్ప, ఆశప్ప, అంజప్ప, భీమప్ప, హరీష్, హనుమంతు, తాయప్ప, కొండయ్య, ఆమ్రప్ప, రాజేష్, సాయప్ప, మారెప్ప, కిష్టప్ప, తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

చెకుముఖి సైన్స్ టాలెంట్ పోస్టర్ ఆవిష్కరణ

నవ తలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా నిర్వహించేందుకు జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గద్వాల ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, సెక్టోరియల్ ఆఫీసర్స్ శాంతిరాజు, ఏ. ఎస్తర్ రాణి, టీ. హంపయ్య,ప్రధానోపాధ్యాయులు పీ.తిమ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీని విద్యార్థుల చెంతకు తీసుకుపోయినాడే సమాజ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం భవిష్యత్తు కాలంలో మెరుగైన విధంగా ఉంటుందని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్ప థాన్ని, సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి జన విజ్ఞాన



వేదిక నిర్వహించే చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రుషి రాజు, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, జేవీవీ కన్వీనర్ జే. ఎల్లస్వామి, సభ్యులు ఆర్. మోహన్, హెచ్. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మికంగా కళాశాల తనిఖీ

నవతెలంగాణ - మల్దకల్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏం హృదయరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి అధ్యాపకుల హాజరు పట్టిక, కళాశాల అంతర్గత పరీక్షల నిర్వహణ, టీచింగ్ డైరీలు తదితర వాటికి సంబంధించిన రిజిస్టర్‌లను క్షుణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆయన అధ్యాపకులు ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కళాశాలకు విద్యార్థుల హాజరు శాతం పెరిగేటట్లు వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని, ప్రతి విద్యార్థి కళాశాల పరీక్షలకు హాజరయ్యేటట్లు చూడాలని , రాబోయే పబ్లిక్ పరీక్షలలో కళాశాల ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇదే సందర్భంలో కళాశాల అధ్యాపకులు కళాశాలలో ఉన్న కరెంటు సమస్య, వర్షాలకు దెబ్బతిన్న గోడలు , కాంపౌండ్‌పై వారికి వివరించారు. ఈ



కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసింహులు అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి ,గోవర్ధన్ శెట్టి, దేవసేనారెడ్డి, తిమోతి, శ్రీనాథ్, జయరాం , ఇష్టికర్, కమలహాసన్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో ఢీకొని .. మహిళ మృతి

నవ తెలంగాణ - క్రిష్ణా



ఆటో ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని హిందూపూరు గ్రామం శివారులో సోమవారం సాయంత్రం చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం .. కర్ణాటక రాష్ట్రం రాయ చూరు జిల్లా దేవాసుగురు చర్చి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులను ఆటోలో హిందూపూర్ గ్రామానికి వస్తుండగా ఓ మహిళా ఆటో ఎదురుగ రావడంతో ఆటో మహిళను ఢీకొని డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ఆటోలో ఉన్నా విద్యార్థుల రోడ్డుపై పడి ఆరుగురు విద్యార్థులకు చిన్న పాటి రక్త గాయా లయ్యాయి. మహిళకు తీవ్ర గాయాలు కావడంతో మక్తల్ ప్రభుత్వ అస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రైవేట్ అస్పత్రి చికిత్స నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.

పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని దసరాపల్లి బుడిదపాడు గ్రామాలలో పశువులకు గాలికూంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. మల్దకల్ మండల పశువైద్యధికారి డా!. పి. వినయ్ కుమార్ , ఉష మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువులలో నోటిలో, గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం, పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుచేసి చికిత్స అందంచాలన్నారు. ప్రతి రోజు నోటిని గిట్టలని పోటాష్యామ్ పర్మాంగానేట్ లోషన్ తో కడగాలి. వ్యాధి సోకిన పశువుకు జొన్న సంకటి, జావా, వంటివి త్రాగిచాలి.పాడి పశువులలో ఈ వ్యాధి వలన పాలు తగ్గిపోవటం, చూడి పశువులు ఈసుకపోవటం అపుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుందన్నారు. గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా152 తెల్లపశువులు, 48గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు.కార్యక్రమంలో , రాజేంద్ర వీఏలు ప్రగతి ,అర్జున్ సింగ్ రామాంజనేయులు ఓఎస్, రాము ఓఎస్, రమేశ్వరయ్య ఓస్, మధు ఓఎస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు కున్సీ , నర్వ విద్యార్థులు ఎంపిక



నవ తెలంగాణ - క్రిష్ణా / నర్వ

రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు కున్సి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సౌమ్య సోమవారం తెలిపారు. ఆదివారం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నారాయణపేట ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియంలో జరిగిన సైక్లింగ్ పోటీలో కున్సీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనబరిచిన పవిత్ర, తనుజ, బాబు, తరుణ్, తాయప్ప, మహేష్, కిరణ్ లు అత్యంత ప్రతిభ పాటవాలు చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఫిజికల్ డైరెక్టర్ సౌమ్య తెలిపారు. నవంబర్ 4 నుంచి 6 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. మారుమూల ప్రాంతమైన కున్సీ నుంచి అత్యధిక విద్యార్థులు ఎంపిక కావడం హర్షనీయమని, ఇందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ సౌమ్యను అభినందిస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సంతోషి అభిలాషించారు. ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహులు, రమేష్, నరేం దర్, ఖాసీం అలీ, ఉష, నరసింహులు, మారెప్ప, రియాజ్, జిందప్ప, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో నర్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుమంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు నారాయణ పేట జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రా ంత పీఈటీ గోపాలం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుంచి 6వ తేది వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొం టారని తెలిపారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సి స్వప్న,కే శిరీష,ఆర్ అశ్విని,యం మహేష్, ప్రవళిక లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రామకృష్ణ అభినందించారు.విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యేల కృషి చేసిన పీడీ స్వరూప ప్రధానో పాధ్యాయులు, ఉపా ధ్యాయ బృందంను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధు సూదన్, మన్యం, రఘు, రాజు, మల్లేష్, శ్రీనివాసులు, శ్రీశైలం, ప్రకాష్,మురళి ప్రసాద్, పిడి స్వరూప, స్నేహ పాల్గొన్నారు.

పొగ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- డాక్టర్ భవానీ

నవ తెలంగాణ - ఊట్కూర్

పొగ రహిత సమాజం నిర్మించడం కోసం కృషి చేయాలని డాక్టర్ భవానీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కాలేజీ విద్యార్థులకు పొగ తాగడం వల్ల జరిగే నష్టాలను, పొగ రహిత సమాజం నిర్మించడంలో యువత యొక్క పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగ త్రాగటం వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో , ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ పర్యవేక్షకులు నరసింహులు ఆరోగ్య కార్యకర్త కవిత ఆశ కార్యకర్తలు లక్ష్మి సోనీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ తోపాటు లెక్చరర్ల బృందం పాల్గొన్నారు

ఉపాధ్యాయుల సంక్షేమం కోసం .. పనిచేసే సంఘం పీఆర్‌టీయూ

నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక సంఘం పీఆర్ టీయూ అని మండల అధ్యక్షుడు గోవర్ధన్ , మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి , గౌరవ మండల అధ్యక్షులు ఫజల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ 2024 ద్వారా నూతనంగా విధులు ల లో చేరిన ఉపాధ్యాయులను కలిసి వారికీ కావలిసిన వివరాలు తెలిపారు. మండ లంలోని లక్ష్మీ పల్లి , తిప్రస్ పల్లి , మో గ్దంపూ ర్ , అవుసలోని పల్లి, చిన్న పొర్ల గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ వడ్ల రవికుమార్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ - గద్వాల
మంగళవారం | అక్టోబర్ 22, 2024 | www.navatelangana.com

స్వచ్ఛంద సంస్థలకు పూర్తి సహకారం

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా స్వచ్ఛంద సంస్థకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో స్వచ్ఛంద సంస్థ లిటీచ్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మంచు లక్ష్మి జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ పరం గా స్వచ్ఛంద సంస్థకు ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లాలోని వెనుకబడ్డ ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధికి, ముఖ్యంగా గట్టు మండలంలో మీ ఫౌండేషన్ ద్వారా పాఠశాలల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమైనవి అన్నారు. మీ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న పాఠశాలలన్నింటినీ నేరుగా సందర్శిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కొత్తగా 140 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి మంచి అందించే విధంగా, విస్తృతంగా పర్యటించి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశాలు నిర్వహించే విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి రాబోవు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సీ.ఈ.ఓకాంతమ్మ, డీ.ఈ.ఓ రవీందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ అధికారుల సమావేశం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అధ్యయనం, అమలు తీరుపై అవగాహన పెంపొందించుకునేందుకు ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇనిస్టిట్యూట్ నుండి జిల్లాకు వచ్చేసిన 25మంది శిక్షణ అధికారులైన ఆల్ ఇండియా సర్వీసెస్ (ఏఐఎస్), సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సీసీఎస్) అధికారులతో ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి కలెక్టర్ బీ.ఎం.సంతోష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా భౌగోళిక స్థితి, నియోజక వర్గాలు, మండలాలు, పట్టు చీరలు, అలంపూర్ ఆలయం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, చారిత్రక కోటల వంటి ముఖ్యాంశాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, చేపట్టే కార్యక్రమాలపై వివరించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించుకుని అవగాహన పొందాలని వారికి సూచించారు. 25మంది శిక్షణాదారుల కోసం 5 గ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వీరి కోసం అధికారులకు కేటాయించినట్లు తెలిపారు. ధరూర్ మండలానికి ఉప్పేర్ గ్రామం, మానవపాడ్ మండలానికి కల్‌కుంట్ల గ్రామం, ఇటిక్యాల మండలానికి కోదం డపురం, మల్దకల్ మండలానికి పెద్దతాండ, ఉండవెల్లి మండలానికి బస్వాపూర్ గ్రామంతో పాటు గద్వాల్, అలంపూర్ మునిసిపాలిటీలను కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామాలలో పరిశీలనకు మండల పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, ఎస్.హెచ్.ఓ లు అందుబాటులో ఉంటారన్నారు. శిక్షణకు వచ్చిన అధికారులంతా అక్టోబర్ 21 నుంచి 28 వరకు నిర్దేశించిన షెడ్యూల్‌కి అను గుణంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, ట్రైనీ ఆల్ ఇండియా సర్వీసెస్ (ఏఐఎస్), సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సీసీఎస్) అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ నుంచి సహకారం అందిస్తాం

- సినీనటి మంచు లక్ష్మి



నవతెలంగాణ - గట్టు

స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద సమస్య అధ్యక్షులు మంచు లక్ష్మి సోమవారం గట్టు మండల పరిధిలో నాలుగు గ్రామాన్ని ప్రాథమిక పాఠశాలలు సందర్శించారు. గట్టు మండలంలోని దాదాపు 20 కి పైగా పాఠశాలను ఆమె టీచ్ ఫర్ చేంజ్ సమస్త ద్వారా ఎంపిక చేసుకొని పాఠశాలకు అభివృద్ధి పరంగా స్వచ్ఛంద సంస్థ ఎల్లప్పుడూ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని , పాఠశాల అభివృద్ధికి చచ్చిన సమస్య ఎప్పుడు పూర్తిస్థాయి ఉంటుందని అన్నారు . రాష్ట్రంలోనే విద్యలో వెనుకబడిన మండలం గట్టు మండలం ఉందని, ఫౌండేషన్ ద్వారా పాఠశాల అభివృద్ధికి దిశగా నడిపిస్తానని అన్నారు. పాఠశాల సందర్శన అనంతరం విద్యార్థి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గట్టు మండలం వెనుకబడిందని చెబు తూనే ఉంటారని, అలాకాకుండా మనం ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మన పైన ఉంటుందని అన్నారు. పాఠశాలకు విద్యార్థులను సక్రమంగా పంపిం చాలని సూచించారు. విద్యార్థులు ఎప్పుడు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ లోప రుగ్మతలపై అవగాహన

నవతెలంగాణ - ధరూర్

మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. పీహెచ్ సీ వైద్య ఆరోగ్య సిబ్బందికి , వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలకు " అయోడిన్ రుగ్మతలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్ మై మాట్లాడుతూ అయో డిన్ కలిగిన ఉప్పుని వాడాలని, అయోడైజ్డ్ ఉప్పు లాభాలను వివరించారు. శారీరక మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుతనం, ఉత్సాహం, జ్ఞాపకశక్తి కలిగి ఉండటం, సంగ్రహణ శక్తి పెరగడం, సక్రమంగా గర్భస్థ శిశువు పెరుగుదల, చదువుల్లో వయసుకు తగ్గ ప్రతిభను చూపడం.. వంటి లాభాలు ఉంటాయని, అయోడైజ్డ్ ఉప్పు వాడకపోతే కలిగే నష్టాలు వివరించారు. గర్భ స్రావం, మృత శిశువు జననం, గొంతు వాపు గాయిటర్,అతి తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జుతనం, చెవిటితనం మూగ తనం, బుద్ధి మాంద్యత, చదువులో వయసుకు తగ్గ ప్రతిభ చూపించలేకపోవడం వంటి నష్టాలు కలుగుతాయని అన్నారు. వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎమ్ లకు , ఆశా కార్యకర్తలకు సూచించారు. మిగతా ఎన్సిడీ ప్రోగ్రాం లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, ఎన్ సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సీ హెచ్ ఓ ఆనందయ్య, సూపర్‌వైజర్లు నర్సింలు, సుజాత, ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సత్వరమే పజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (40) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ రామచందర్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ అమరువీరుల త్యాగాలు చిరస్మరణీయం

- కలెక్టర్ బీ.ఏం.సంతోష్
- పోలీసు అమరవీరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజా సేవకు పునరాంకితమవుదాం
- ఎస్పీ. టీ శ్రీనివాసరావు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశ రక్షణ, శాంతి భద్రతల కోసం విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని కలెక్టర్ బీ.ఏం.సంతోష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ అనంతరం కలెక్టర్, ఎస్పీ టీ శ్రీనివాసరావుతో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుంచి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 214 మంది పోలీస్ అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ కె . గుణ శేఖర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆలంపూర్ ఎం.ఎల్.ఏ కే.విజయుడు జిల్లా అదనపు ఎస్పీ, డీఎస్పీ సత్యనారాయణ, సా యుధ దళా డీఎస్పీ నరేందర్ రావు, గద్వాల్, ఆలంపూర్, శాంతినగర్ సీఐ లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు , పోలీస్ అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఆర్.ఐ వెంకటేష్ సారధ్యంలో సాయుధ పోలీసుల 'శోక్ శ్రస్త్' చేసి మరణించిన పోలీసు అమరవీరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సంధ్బంగా కలెక్టరు మాట్లాడుతూ దేశరక్షణలో శాంతి భద్రతల లో సమాజ సంరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం అని, వారి త్యాగాలకు గుర్తుగా ఈ రోజు వారిని స్మరించుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ అమరుల త్యాగాలను కొనియాడారు. దేశ రక్షణలో, అంతర్గత భద్రతలో పోలీసులు అన్నీ రకాల సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాగే ప్రజలను చైతన్య పరచడం లోని ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు. పోలీస్ సేవల వల్లే సమాజం లో ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన పోలీస్ అమారుల త్యాగాలు వెల కట్టలేనివి అన్నారు. భారత్ - చైనా సరిహద్దులోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో 16వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డ కట్టే మంచు పర్వతాల మధ్య ఉన్న వేడి నీటి బుగ్గ (హాట్ స్ప్రింగ్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిందనీ, మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దుల్లో భారత భూ









బాగలైన లడక్, సిచియన్ ప్రాంతాలు కీలకమైన సరిహద్దుల్లో 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూ బాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్‌పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడిందని, ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారని అన్నారు. భారత జవాన్ల రక్తం తో తడిచిన హాట్ స్ప్రింగ్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్ర స్థలం గా రూపు దిద్దుకుందని అన్నారు. అప్పటి నుంచి ప్రజా రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామన్నారు. ఇలా ప్రతీ సంవత్సరం దేశం కోసం ఎంతో మంది జవాన్లు తమ ప్రాణాలను అర్పించారన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఈ సంవత్సరం 214 మంది వీరయోధులు మృతి చెందారన్నారు. మన రాష్ట్రంలో గతంలో కూడా తీవ్రవాదుల చేతుల్లో వ్యాస్, కృష్ణప్రసాద్, పరదేశీనాయుడు, ఉమేశ్ చంద్ర తో పాటు ఎందరో సంఘ విద్రోహ శక్తులతో చేసిన పోరాటంలో అమరులయ్యారని అన్నారు, ప్రతి పోలీస్ తన కుటుంబ సంతోషాలను వదులుకొని కుటుంబ సభ్యులతో హాయిగా జరుపుకోకుండా ప్రజల రక్షణగా రోడ్డుపై విధులు నిర్వహిస్తూ ప్రజల సంతోషాన్ని తన సంతోషంగా భావించి విధులు నిర్వహిస్తారని, వారికి అండగా నిలబడిన కుటుంబ సభ్యులకు ముఖ్యంగా పోలీస్ కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపారు. పోలీసులు సమాజం కోసం, భవిష్యత్తు తరాల కోసం, ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఎవరికీ ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలను ఎదురొడ్డి విధులు నిర్వహిస్తున్నారని, పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరమని అన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమ ను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అమరులైన వారి ఆశయాలను కొనసాగిస్తూనే వారి స్ఫూర్తిగా విధుల్లో రాణిస్తూ ప్రజలకు సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఓ సతీష్ కుమార్,ఎస్పీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్, టాటా బాబు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, అన్నివిభాగాలఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- జిల్లా విద్యాధికారి రవీందర్



నవతెలంగాణ - గట్టు


విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. సోమవారం గట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన ప్రతి తరగతి గదిని పరిశీలించారు. అనంతరం అక్కడున్న రిజిసర్‌ను పరిశీలించారు . అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఆ దిశగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఒక్కరూ మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అంతేకాకుండా చదివే ప్రతి పాఠశాలలో మంచిగా చదివి పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అన్నారు. ప్రతిరోజు పాఠశాలకు తప్ప నిసరిగా హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు. మీరు ప్రతిరోజు పాఠశాలకు వస్తేనే ఇక్కడ ఉన్న ఉపాధ్యా యులు చెప్పే బోధన మీకు అర్థమవుతుందన్నారు. అప్పుడే మీరు రాబోయే 10వ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. ఇప్పటి నుంచి ఓ లక్ష్యంతో చదువుకుంటేనే మీ భవిష్యత్తు బాగుంటుందని సూచించారు. అంతేకాకుండా ఇక్కడ బోధించే ప్రతి ఉపాధ్యాయుడు కూడా సమయ పా లన పాటించి ప్రతిరోజు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఒకటికి రెండుసార్లు విద్యాబోధన చేయాలని అన్నారు. పాఠశాలలో 100శాతం రిజల్ట్ తీసుకోవాల్సిన బాధ్యత మీ పైనే ఉంటుందని ఉపాధ్యాయు లకు సూచించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లా రెడ్డి , జిల్లా సమన్వయ అధికారి హంపయ్య , జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు రామకృష్ణారావు , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి..

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆత్మహత్యకు కారణమైన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని గొంగళ్ల రంజిత్ కుమార్, బుచ్చిబాబు లు డిమాండ్ చేశారు. మల్దకల్ మండలం బిజ్జారం గ్రామానికి చెందిన వడ్డెర కవిత కూతురు రాజేశ్వరి గత 5 సంవత్సరాల నుంచి బండ్ల రాజశేఖర్ రెడ్డి సడ్డకుడు డీ. సత్యరెడ్డి దగ్గర పనిచేసేదనీ తర్వాత తల్లి అయినా కవిత తన పాపని ఇంటికి తీసుకెళ్లిందని కొన్ని రోజుల తర్వాత బండ్ల రాజశేఖర్ రెడ్డి సీడ్ ఆర్గనైజర్ అమ్మాయిని ఇంట్లో పనికి కుదుర్చుకున్నాడన్నారు. దాదాపు రెండు నెలల క్రితం దొంగతనం జరిగిందని చెప్పి రాజేశ్వరిపై దొంగతనం మోపి, కొన్ని రోజుల తర్వాత మళ్లీ మా బంగారు దొరికిందని రాజేశ్వరి అమ్మమ్మని పిలిచి రాజేశ్వరిని తమ కారులో ఇంటికి పంపారన్నారు. ఇంతటితో ఊరుకోకుండా పది రోజుల క్రితం ఇంకా బంగారు పోయిందని, దీనికి కారణం మీ పాపని మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టగా, ఆ అమ్మాయిని స్టేషన్‌కి తీసుకెళ్లగా సాయంత్రానికి ఇంటికి వచ్చిన అమ్మాయి ఏడుస్తూ ఇంట్లో వారికి ఆ దొంగతనం నేను చేయలేదని చెబుతూ మరుసటి రోజు ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. ఆ అమ్మాయికి సీరియస్ ఉందని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చెప్పగా కర్నూల్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకురాగా ఐదు రోజుల తదనంతరం, వారి దగ్గర సరైన ఆర్థిక స్తోమత లేక ఐదు రోజులు అక్కడ ఉంచి, కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ విషయమై బాధిత కుటుంబాన్ని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పరామర్శించి వాస్తవాలు తెలుసుకున్నారు.పేదలు అయినంత మాత్రాన వాళ్ళకి ఆత్మాభిమానం లేదనుకోవద్దని, ఆత్మాభిమానం ఉండబట్టే కష్టపడి మీ ఇంట్లో పని చేస్తున్నదని, అలాంటి పాప గూర్చి వాస్తవాలు తెలుసుకోకుండా దొంగతనం మోపడం, అది కూడా రెండు నెలల క్రితం ఇంటికి పంపిన అమ్మాయిపై దొంగతనం మోపడం అన్యాయమని అన్నారు. మైనర్ అని తెలిసినా కూడా ఎలా పనిలో పెట్టుకున్నారని అన్నారు. ఆత్మహత్యాయత్నం చేసి పరిస్థితి సీరియస్‌గా ఉన్నదని తెలిసి ఇప్పటిదాకా కనీసం పరా మర్శించకపోవడం దారుణమని అన్నారు. వెంటనే పోలీసులు నిష్పక్షపాతకంగా విచా రణ జరిపి ఈ పరిస్థితికి కారకులైన వారిపై చర్యలు తీసుకొని ఆ కుటుం బానికి న్యాయం చేయాలని, లేని పక్షంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతుందన్నారు.



గ్రామ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి నాయక్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేసి రోడ్లమీద నీరు పారకుండా చూడాలని, అదేవిధంగా మరుగుదొడ్లు వినియో గించుకునేలా ప్రజలకు అవేర్నెస్ చేయాలని అన్నారు గ్రామంలో పోల్ ఫ్లడ్ లైట్స్ మాచర్ల గ్రామ బస్టాండులో అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సి కాలనీలో వేయించాలని అన్నారు, బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్చాలని డ్రాపౌట్స్ కాకుండా చూడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు గ్రామానికి సక్రమంగా ఖర్చు చేయాలని అన్నారు. నిధులు పక్క దారి పట్టడుండా, నాసిరకమైన పనులు చేయకుండా చూడాలన్నారు. నిధుల వివరాలు , ఖర్చు అయిన వివరాలు గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుపై పెట్టాలని పేర్కొన్నారు. మొక్కలు సంరక్షించాలని, అంగని వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో భోజనం నాణ్యవంతంగా అందేవిదంగా చూడాలని , పాత బడిన నివాసాలు తొలిగించాని, ఎస్సీ కాలనీ మెన్ రహదారి కు సీసీ రోడ్డు వేయించాలని, నిత్యం వాటర్ ట్యాంకులు శుభ్రపర్చాలని, మిషన్ భగీరథ నీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ గుంతల మాయమైన దగ్గర మొరుసు వేయించాలన్నారు. గ్రామంలో నిత్యం పర్యవేక్షణ చేస్తూ గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీ.వీ నరసింహ



నవతెలంగాణ - మల్దకల్

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీ.వీ నరసింహ కోరారు. సోమవారం అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ నెల 25,26 తేదీలలో గద్వాల అనంత కన్వెన్షన్ హాల్లో సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభల కరపత్రాన్ని మల్ద కల్ మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఎప్పుడు రైతుల, కార్మికులు, ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్, జాన్ వెస్లీ రాష్ట్ర నాయకులు ఎం వీ రమణ హాజర వుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. గ్రామ సభ నిర్వహించి నూతన కార్యదర్శిగా గంగానని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగన్న ,సవరణ , నర్సింలు, సామేలు,పాంటన్న, రసూలు, తిమ్మప్ప , అంజనేయులు పాల్గొన్నారు.

చిన్నంపల్లి ముంపు నిర్వాసితులకు.. న్యాయం చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయకుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

చిన్నంపల్లి రిజర్వాయర్ ముంపు నిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీ.ఆర్.ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ ప్యాకేజ్ 101 లో చాగదొన గ్రామంలో 244 ఎకరాల ప్రభుత్వ భూమిని నష్టపరిహారం పేరుతో కమిషన్ల కోసం, ప్యాకేజీల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. చిన్నోని పల్లె రిజర్వాయర్ ద్వారా భూములు కోల్పోయిన నిరు పేద రైతులను అడ్డుపెట్టుకుని 244 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వ భూమి, బంజరు భూములు ఎలాంటి వ్యవసాయం చేయని వారి పేర్లు రెవెన్యూ రికార్డులలో లేకుండా లేని భూములను ఉన్నట్లుగా చూపించి ప్రభుత్వం నుంచి రావలసిన నష్ట పరిహారం డబ్బులు దోచుకోవడానికి రెవెన్యూ అధికారులను అడ్డు పెట్టుకొని అధికార పార్టీ నాయకులు కుట్ర చేస్తున్నారన్నారు. చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములకు దొంగ పత్రాలు సృటించి ప్రభుత్వ సొమ్మును కాజేయడానికి చేసిన ప్రయత్నాన్ని గతంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తిప్పికొట్టారని అన్నారు. ప్రభుత్వం మారడంతో ఎలాగైన ఎలాంటి పనికిరాని ఆ ప్రభుత్వ భూములు రైతులకు చెందినవి అని ఆ రైతులకు కుడా తెలియకుండా పేద రైతుల పేరుతో నకిలీ పత్రాలు సృష్టించి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వం నుంచి రావలసిన నష్టపరిహారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్న ఆప్రయత్నాన్ని విరమించి చిన్నోనిపల్లి రిజర్వాయర్ ద్వారా భూములు కోల్పోయిన ఆ గ్రామ ప్రజలకు ఆర్ఆర్ సెంటర్లో 2013 చట్టం ప్రకారం మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే రాష్ట్రలో కా యుక్త, విజిలెన్స్ అధికారులకు చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి, రెవెన్యు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కి రాతపూర్వకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంద మల్లికార్జున్, అనంతపురం బీచుపల్లి, బాలస్వామి, మల్దకల్ రాంకుమార్, సద్దలోనిపల్లి రాము, దానం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రులకు అవార్డులతో సరిపెడుతున్నారు

- ప్రోత్సాహక నిధులు రాకపోవడంతో సిబ్బంది నిరుత్సాహం.



నవతెలంగాణ -అచ్చంపేట

ప్రభుత్వ ఆసుపత్రులలో రోజులకు మెరుగైన వైద్యం అందించడంలో , డెలివరీలు , నార్మల్ డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచే విధంగా కృషి చేసినందుకు, ఆస్పత్రుల పరిసరాలు పరిశుభ్రత పాటించినందుకు ప్రభుత్వం ఆస్పత్రులకు కాయకల్ప అవార్డు పేరుతో ప్రోత్సహించేందుకు ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతుంది. కాయకల్ప అవార్డు ఎంపిక కమిటీ బృందం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పర్యవేక్షణ చేసి కాయకల్ప అవార్డుకు ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే ఎంపిక రాష్ట్ర బృందం ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించింది. కాయకల్ప అవార్డుకు ఎంపికైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల జాబితాను ప్రభుత్వానికి అందజేశారు..కాయకల్ప అవార్డుకు ఎంపికైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 50 వేల నుండి రెండు లక్షల రూపాయలు ప్రోత్సాహక నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. గత రెండేళ్లుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఎంపికైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది నిరుత్వంతో ఉన్నారు. మంచి పేరు కోసం ఎంతో కష్టపడి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గాని పరిశుభ్రత ఉంచడం ఏంతో శ్రమించామని సిబ్బంది చెబుతున్నారు.. కానీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో నిరుత్వంతో ఉన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో నాగర్కర్నూల్ జిల్లాలో వెల్దండ తోటపల్లి అంబటిపల్లి తిమ్మాజిపేట వెన్న చర్ల తెలకపల్లి, బల్మూర్, పెద్దపల్లి, వంగూరు మన్ననూర్, పాలెం, పెంట్లవెల్లి, లట్టుపల్లి బిజినపల్లి , పెద్ద కొత్తపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కాయకల్ప అవార్డు కింద ఎంపికయ్యాయి ఒక్కొక్క ఆసుపత్రికి ప్రోత్సాహక నిధులు 50 వేల చొప్పున రావలసి ఉంది. ప్రభుత్వ నిధులు మంజూరు చేయకపోవడం పట్ల ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది నిరుత్సంతో ఉన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో వటువర్లపల్లి మన్ననూరు, సిద్దాపూరు అంబటిపల్లి, వెల్దండ చారగొండ, లట్టు పల్లి, తాడూరు ,రఘుపతిపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కాయకల్ప అవార్డు కోసం ప్రభుత్వం గుర్తించింది. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రోత్సాహక నిధులు 50 వేల చొప్పున నిధులు రావాల్సి ఉంది. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని , ఉత్సాహంతో పేదలకు ఆరోగ్య సేవలు మరింత విస్తృతంగా అందిస్తారు. ఏ రెండేళ్లుగా నిధులు మంజూరు చేయడం లేదు. స్వరాజ్యలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, నాగర్ కర్నూలు జిల్లా.గత ఏడాది ఎంపిక చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. కాయకల్ప అవార్డులు మాత్రమే ఇచ్చారు. ఈ ఏడాది కూడా కాయకల్ప అవార్డు కోసం 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపిక చేశారు నిధులు మంజూరు చేస్తే సిబ్బంది ప్రోత్సాహంతో సేవలు విస్తృతం చేస్తారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం..

- పేదల ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న పేదల ఆపద్బాంధవుడు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. సోమవారం ఊర్కొండ మండలం బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన మల్లెకేడి యాదయ్య(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు, జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం కింద 5వేల ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోక్తాల చంద్రశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు తాడెం ఆంజనేయులు, వెంకటయ్య శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మయ్య గౌడ్, నర్సింహ, సహదేవ్, యాదయ్య, జంగయ్య, జంగయ్య, రాములు, చందు, చిన్న రాజు, పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల దినోత్సవం



నవతెలంగాణ- ఇటిక్యాల

ఎర్రవల్లి మండలం లో సోమవారం బెటాలియన్ డిఐజి ఎంఎస్ సిద్ధికి అన్యువల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా.. జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి బెటాలియన్ కి వచ్చారు. బెటాలియన్ లో ఉన్న ఆల్ గ్రూప్స్ అండ్ వెల్ఫేర్ ఆఫీస్ లను పర్యవేక్షించారు.అదేవిధంగా సోమవారం బెటాలియన్ లో జరుగుతున్న పోలీస్ అమరవీరుల దినోత్సవంలో పాల్గొని విధినిర్వహణలో అమరులైన పోలీస్ సిబ్బందికి నివాళు లర్పించారు.తదుపరి కొత్తగా ట్రైనింగ్ పొందుతున్న 527 మంది టీజీఎస్పి ఎస్సీటీపీసీలను కలవడం జరిగింది. భవిష్యత్తులో విధి నిర్వహణలో ఎలాంటి మెలుకు వలు పాటించాలో చెప్పి ట్రైనీ కానిస్టేబుల్స్ లను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో భాగంగా బెటాలియన్ కమాండెంట్, శ్రీ ఎన్‌విసాంబయ్య , అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం ,అసిస్టెంట్ కమాండెంట్ చౌహాన్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజారావు, ఆర్‌పిసింగ్, గోపాల్,వెంకటేశ్వర్లు,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని మారేడు మాన్ దిన్నే గ్రామానికి చెందిన కాట్రావత్ శాంతమ్మ శ్రీరాములు ఆహ్వాన మేరకు వధూ వరులైన శిరీష,శ్రీకాంత్ వివాహ వేడుకల్లో పాల్గొని మాజీ జెడ్పిటిసి శ్రీమతి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు మాజీ సర్పంచ్అరవింద్, మాజీ ఎంపీటీసీ మంగమ్మ అమ్రనాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, ఫారెస్ట్ చైర్మన్ ఆంగోత్ రాజు



నాయక్,మాజీ వార్డ్ నెంబర్ చటమోనిరేణుక,రాముడు,కేతావత్ రాజు నాయక్, మేకల నాగశేషి,మేకల శంకరయ్య, భీమా నాయక్, శివ నాయక్, మేకల నాగయ్య ,వేడుక రావు పల్లి తండా జగన్ నాయక్ తదితరులు ఉన్నారు.

రెండేళ్లు అయినా పూర్తికాని గ్రంథాలయం భవనం పనులు

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయం నూతన భవనం నిర్మాణ పనులు రెండేళ్లైనా పూర్తి కావడం లేదు. ఈ భవనం నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులతో 2022 జూన్ 18న శంకుస్థాపన చేశారు. కానీ నూతన భవనం నిర్మాణ పనులు నెమ్మదిగాసాగుతున్నాయని పాఠకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు.

నక్క దాడిలో 9 మేక పిల్లలు మృత్యువాత..

నవతెలంగాణ వెల్దండ

మండల కేంద్రం సమీపంలోని మొర సైదమ్మ వ్యవసాయ పొలంలో దొడ్డిలో ఉన్న తొమ్మిది మేక పిల్లలు సోమవారం తెల్లవారు జామున నక్కదాడిలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. డి ఆర్ ఓ కుర్మతి ,బీట్ ఆఫీసర్ లలిత తెలిపిన వివ రాల ప్రకారం.. రోజు మాదిరిగానే మొర సైదమ్మ తన వ్యవసాయ పొలంలోని దొడ్డి ఏర్పాటు చేసి మేకలను అక్కడే నుంచి ఇంటికి వస్తారు. సోమవారం ఉదయం రోజు మాదిరిగా వ్యవసాయ పొలానికి వెళ్లిన వారికి వీగత జీవంతులుగా పడి ఉన్న మేక



పిల్లలను చూసి గుర్తుతెలియని జంతువు దాడిలో మృతి చెందినట్లుగుర్తించి సమా చారం ఇచ్చినట్టు తెలిపారు. సంఘ టన స్థలానికి వెళ్లి పరిశీలించగా దొడ్డిలో ఆ జంతువు కాలి ముద్రల ఆధారంగా నక్కగా గుర్తించినట్లు బీట్ ఆఫీసర్ తెలిపారు.

హాసినికి ఘన సన్మానం

వెల్దండ : వెల్దండ మండల కేంద్రానికి చెందిన వెల్దండ రామకృష్ణ కుమార్తె వెల్దండ హాసిని నీట్ పరీక్షల్లో 531 మార్కులు సాధించింది. ఉమ్మడి. అదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించినది. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణానికి చెందిన నాయకులు దుర్గాప్రసాద్, నరేష్ చారి , నరసింహ అంజయ్య చారి పాండు రంగా చారి లు సోమవారం మండల కేంద్రంలో హాసిని ని శాలువాలతో సన్మానించి రూ. 10 వేల నగదు ప్రోత్సా హకాన్ని అందించి అభినందించారు.వైద్య విద్యలో ఉన్నతంగా రాణించి మంచి పేరు తెచ్చుకొని పేద ప్రజలకు వైద్యానికి సహాయపడాలని అన్నారు సన్మానించారు.

సర్వ హక్కుల పత్రం ఆధారంగా భూమి చేసుకున్నానని వినతి..

వెల్దండ : సర్వ హక్కుల పత్రం ఆధారంగా తన భూమి నీ నేను నా పేరిట రిజిస్టర్ చేసుకున్నారని కుప్పగండ్ల గ్రామానికి చెందిన ఆలేటి నారాయణ తహసీల్దార్ కార్తీక్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. న్యాయంగా చేసుకున్న భూమిపై ఫిర్యాదు చేశారు. విచారం చేసి నాకు న్యాయం చేయాలని కోరారు.

జర్నలిస్టు సుదర్శన్ పై దాడి చేసిన వారిపై

కఠినంగా శిక్షించాలి

-మాల మహానాడు సంకీ కురుమయ్య

నవతెలంగాణ కందనూలు

ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జర్నలిస్టు సుదర్శన్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నాగర్ కర్నూలు జిల్లా మాల మహానాడు ప్రచార కార్యదర్శి సంకి కురుమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం జీతం లేకుండా పనిచేస్తున్న ఒకే ఒక వ్యక్తి జర్నలిస్టు అని ఇలాంటి వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో వ్యక్తుల వల్ల అధికారుల ద్వారా వివిధ నాయకుల ద్వారా ప్రజలపై జరుగుతున్న అన్యాయాలపై ప్రజల పక్షాన ధైర్యంగా పత్రికల ద్వారా కావచ్చు సోషల్ మీడియాలో ద్వారా ప్రజల్లోకి వార్తల ద్వారా తీసుకువస్తున్న జర్నలిస్టులు సమాజానికి ఎంతో అవసరమని ఇలాంటి వారిపై దాడులు చేయడం సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు .అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుపై కూడా గతంలో దాడి చేశారు. అదేవిధంగా జర్నలిస్ట్ సుదర్శన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో దారుణం జరిగింది సుదర్శన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల మహానాడు నాగర్ కర్నూలు జిల్లా ప్రచార కార్యదర్శి సంకి కురుమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులను కోటిన తిటిన సుప్రీంకోర్టు తీర్పు 50 వేల జరిమానా ఐదు సంవత్సరాల జైలు శిక్ష సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షదాయకం.

నీలి రంగులో నీరుకాలుష్యం



క్రిష్ణా : మండల పరిధిలోని ఆలం పల్లి గ్రామం నుండి చేగుంటకు వెళ్లే దారిలో మిషన్ భగీరథ పైపు పలగడం ద్వారా గుంతలో నీళ్లు చేరాయి. ఆ నీళ్లను పక్కనే ఉన్న పొలాల రైతులు ట్రాక్టర్ ద్వారా పొలానికి మందు పిచికారి చేయడానికి వాడుతున్నారు. ఈ సందర్భంలో అక్కడే మందు లను కలపడం ద్వారా ఆ మందులు గుంతల నిలబడిన నీళ్లలో చేరి కాలుష్యం ఏర్పడి, నీలి రంగులోకి మారాయి. ఆ నీళ్ళు మళ్లీ మిషన్ భగీరథ పైప్‌లైన్ లో చేరుకొని తాగేవారు అనారోగ్య పాలయ్యే ప్రమాదం ఉందని పైప్ లైన్ వెళ్లే ముందు గ్రామాలు జాగ్రత్త ఉండాలని చుట్టూ ఉన్న రైతులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని వెన్నచెర్ల గ్రామంలో వడ్డెర శైలేష్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలిసిన వడ్డెర సంఘం నాయకులు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు వడ్డెర సంఘం నాయకులు తమ వంతు ఆర్థిక సహాయంగా 14,500 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం అధ్యక్షులు పసుపుల నరసింహ. తిమ్మాజీపేట మండలం అధ్యక్షులు బాలస్వామి, అచ్చంపేట మండల అధ్యక్షులు పిట్టల నరేందర్, పెద్దకొత్తపల్లి మండల వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు ఇరగ దిండ్ల మల్లేష్, వడ్డెర సంఘం నాయకులు లాలు స్వామి, ఇరగ దిండ్ల నాగేశ్వర్, పసుపుల చెన్నయ్య ఓర్సు బంగారయ్య, ఓర్సు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పరిశ్రమల అవగాహన సదస్సు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య

పెద్దకొత్తపల్లి : సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల రూపకల్పన ద్వారా నిరుద్యోగ యువత ఏ విధంగా స్వయం ఉపాధి ఏర్పరుచుకోవాలన్నారు. వారు ఆర్థికంగా ఎలా బలపడాలి, వారి వారి ప్రాంతాలలో ఎలాంటి పరిశ్ర మలు నిర్మించుకోవాలి అంశాలపై యువతకు అవ గాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలి పారు. యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.